RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి సంపుటి : 2 సంచిక : 35 శుక్రవారం, మార్చి 01, 2024 పేజీలు : 4

### రాచకొండలో 14 మంది ఇన్స్‌స్పెక్టర్ల సరెండర్

రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో పనిచేస్తున్న 14 మంది ఇన్స్‌స్పెక్టర్లను మల్టీ జోన్ 2కు సరెండర్ చేస్తూ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి ఆదేశాలు జారీ చేశారు. సరెండర్ అయిన ఇన్‌స్పెక్టర్లు గత కొన్నేళ్ల నుంచి రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్నారు. సరెండర్ అయిన వారిలో కుషాయిగూడ ఎస్‌హెచ్‌ఓ ఎం. మహేష్, ఘట్‌కేసర్ ఎస్‌హెచ్‌ఓ జి. గోవర్ధనగిరి, కుషాయిగూడ డిఐ, వనస్థలిపురం డిఐ వెంకటయ్య, కుషాయిగూడ ట్రాఫిక్, చౌటుప్పల్ ట్రాఫిక్ ఇన్స్‌స్పెక్టర్లు ఉన్నారు. మహేష్, కిరణ్‌కుమార్ గతంలో నాచారం ఇన్స్‌స్పెక్టర్లుగా పనిచేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి

# అరుదైన గౌరవం



**హైదరాబాద్ ఫిబ్రవరి, 29 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. దేశంలోని 100 మంది అత్యంత శక్తివంతమైన భారతీయుల జాబితాను విడుదల చేయగా, అందులో సిఎం రేవంత్ రెడ్డి పేరు కూడా ఉంది. రానున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ప్రముఖ జాతీయ మీడియా సంస్థ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దీనిని విడుదల చేసింది. ఇందులో మొదటి మూడు స్థానాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఉన్నారు. ఇక తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి 39 వ స్థానంలో ఉండగా, ఎపి సిఎం జగన్ 56 వ స్థానాన్ని దక్కించుకున్నారు. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ 16, సోనియా గాంధీ 29, మల్లిఖార్జున ఖర్గే 36, ప్రియాంక గాంధీ 62 స్థానాల్లో ఉన్నారు. అంతేగాక ఈ జాబితాలో పలువురు కేంద్రమంత్రులు, ముఖ్యమంత్రులు, న్యాయమూర్తులు, సినీ కళాకారులు, క్రీడాకారులతో పాటు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు చోటు సంపాదించుకున్నారు.

# కేంద్రం గుడ్ న్యూస్..

## పీఎం సూర్యఘర్ యోజనకు కేబినెట్ ఆమోదం

న్యూఢిల్లీ: కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. పీఎం సూర్యఘర్ యోజనకు కేబినెట్ గురువారం ఆమోదం తెలిపింది. రూ.75,021 కోట్ల నిధులతో పథకాన్ని ప్రారంభించింది. 2025 నాటికి అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానల్ ఏర్పాటు చేయనుంది. దీంతో కోటి గృహాలకు ఉచితంగా సోలార్ విద్యుత్ అందనుంది. ఈ పథకం కింద కోటి ఇళ్లకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనుంది కేంద్రం. సౌర విద్యుత్ వినియోగం పెంచేందుకు కేంద్రం చర్యలు తీసకుంది. రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటుకు వెబ్ సైట్‌లో దరఖాస్తులను స్వీకరించనుంది. ఈ నెల 13న పథకాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. కోటి కుటుంబాలకు ఉచిత విద్యుత్‌ను అందించే పథకానికి కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మొత్తం రూ.75,021 కోట్లతో కోటి ఇళ్లలో రూఫ్ టాప్ సోలార్‌ను ఏర్పాటు చేసేందుకు సంబంధించిన ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజనకు మంత్రివర్గం గురువారం ఆమోదం తెలిపింది. సౌర విద్యుత్ వినియోగాన్ని మరింత విస్తరించి సామాన్య పౌరులపై కరెంట్ ఛార్జీల భారం తగ్గించేలా కేంద్రం చర్యలు తీసుకుంటుంది. ఫిబ్రవరి 13 న ప్రధాన మంత్రి ఈ పథకాన్ని ప్రారంభించారు. ప్రజలపై కరెంటు బిల్లుల భారం పడకుండా సౌర విద్యుత్ వాడకాన్ని కేంద్రం ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా తాజా పథకాన్ని



ప్రకటించింది. ఈ పథకంలో సౌర విద్యుత్ ఫలకలు అమర్చుకునే వారికి

## కోటి ఇళ్లకు...

# ఉచిత విద్యుత్

భారీగా రాయితీలు ప్రకటించింది. దానితోపాటు బ్యాంకు రుణాలు కూడా అందిస్తోంది. ఈ పథకం 1 కెడబ్లు విద్యుత్‌ను ఉత్పత్తి చేసే సోలార్ సిస్టమ్‌కు రూ. 30,000 సబ్సిడీ, 2 కెడబ్లు సిస్టమ్‌కు రూ. 60,000, 3 కెడబ్లు లేదా అంతకంటే ఎక్కువ సామర్థం కలిగిన సోలార్ వ్యవస్థకు రూ. 78,000 సబ్సిడీని అందిస్తోంది. ప్రతినెలా 300 యూనిట్ల వరకు ఉచిత విదుయత్ అందించి కోటి కుటుంబాలలో వెలుగులు నింపాలన్నదే ఈ పథకం లక్షం. ఈ పథకం కింద అందించే సబ్సిడీలను నేరుగా ప్రజల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని ప్రధాని గతంలో తెలియజేశారు.

2025 నాటికి అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలపై రూఫ్ టావ్ సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్టు కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ మీడియాకు వెల్లడించారు. ఈ సోలార్ ప్యానళ్ల ఏర్పాటుకు వెబ్‌సైట్‌లో గృహ వినియోగదారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు తెలిపారు.

## 11,062 పోస్టులతో...

# మెగా డీఎస్సీ నోటిఫికేషన్



## విడుదల చేసిన సీఎం రేవంత్

**హైదరాబాద్ ఫిబ్రవరి, 29:** రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలయింది. మొత్తం 11,062 ఉద్యోగాల భర్తీకి సంబంధించిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. వీటిలో స్కూల్ అసిస్టెంట్ 2,629, భాషా పండితులు 727, పీఈటీలు 182, ఎస్జీటీలు 6,508, ప్రత్యేక కేటగిరీలో స్కూల్ అసిస్టెంట్లు 220, ఎస్జీటీ (స్పెషల్ ఎడ్యుకేషన్) 796 పోస్టులు ఉన్నాయి. మార్చి 4 నుంచి ఏప్రిల్ 2 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. దరఖాస్తు చేసుకునేవారు ఫీజు రూ.1000 చెల్లించాల్సి ఉంటుంది. డీఎస్సీ రాత పరీక్షలను కంప్యూటర్‌బేస్డ్ టెస్ట్ (సీబీటీ) పద్ధతిలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ, సంగారెడ్డిలో పరీక్షలు నిర్వహించనున్నారు. అయితే పరీక్షలు ఎప్పుడు ఉంటాయనే విషయాన్ని ప్రకటించలేదు. కాగా, రాష్ట్రంలో గత ఏడాది 5,089 టీచర్ల భర్తీకి జారీ చేసిన పాత డీఎస్సీ నోటిఫికేషన్‌ను రద్దు చేసిన విషయం తెలిసిందే. అప్పట్లో దరఖాస్తు చేసుకున్న వారు తాజాగా మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు.

**ముఖ్యమైన తేదీలు..**

ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం: 2024, మార్చి 4
దరఖాస్తులకు చివరితేదీ: ఏప్రిల్ 2 వరకు
అప్లికేషన్ ఫీజు: రూ.1000
వెబ్‌సైట్: https://schooledu.telangana.

# మెట్రో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పెట్టండి

## భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ ను కోరిన ఉప ముఖ్యమంత్రి భట్టి



**హైదరాబాద్ ఫిబ్రవరి, 29 :** తెలంగాణ రాష్ట్రంలో మెట్రో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పెట్టండి. అవసరమైన భూమి, ఇతర వనరులు, సహకారం ప్రభుత్వ పక్షాన అందిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం సచివాలయంలో భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ కంపెనీ సీఎండి శంతను రాయ్ బృందంతో డిప్యూటీ సీఎం సమావేశం అయ్యారు. BEML కంపెనీ బేస్ ఎక్కడ, ఏ ఏ రంగాల్లో పెట్టుబడులు, ఉత్పత్తులు సృష్టిస్తుందో అడిగి తెలుసుకున్నారు. మెట్రో రైల్ కోచ్ లు, రక్షణ, మైన్స్ వంటి రంగాల్లో తమ కంపెనీ పని చేస్తుందని సీఎండీ శంతను రాయ్ డిప్యూటీ సీఎం వివరించారు. బెంగళూరు కేంద్రంగా తమ కంపెనీ పని చేస్తుందని, రక్షణ రంగానికి సంబంధించి కేరళ రాష్ట్రంలోని పాలక్కడ్‌లో, సింగరేణిలో ఎర్త్ మూవర్స్ రంగాల్లో పనిచేస్తున్నట్టు వివరించారు. హైదరాబాద్‌లో ప్రాంతీయ కార్యాలయం ఉన్నట్టు తెలిపారు. హైదరాబాద్‌లో మెట్రో విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నందున తాము రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి ఆసక్తిగా ఉన్నట్టు BEML, CMD తెలిపారు. మెట్రో కోచ్ ఫ్యాక్టరీల తయారీలో ఇతర కంపెనీలకు BEMLకు ఉన్న తేడా ఏంటి? ధరలు, నాణ్యత వంటి అంశాల్లో మీకు ఉన్న ప్రత్యేకత ఏంటో కంపెనీ లెటర్ పై వివరించాలని తెలిపారు. సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్‌సభలో ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి మధ్య ఎన్నికల పోరు: డికె అరుణ



హైదరాబాద్ : వచ్చే లోక్ సభ ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్ మధ్య ద్విముఖ పోరు ఉంటుందని, మెజార్టీ సీట్లు తమ పార్టీ కైవసం చేసుకుంటుందని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డి. కె. అరుణ పేర్కొన్నారు. ఎంపి అభ్యర్థుల తొలి జాబితాపై కసరత్తులు జరుగుతున్న నేపథ్యంలో మీడియాతో మాట్లాడుతూ తొలి జాబితాలో తెలంగాణ నుంచి ఎక్కువ సీట్లు ప్రకటించే అవకాశం ఉందని, ఒక్కో నియోజకవర్గం నుంచి 5మందికి పైగా పేర్లు ఉన్నాయని, గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నవాళ్లకే సీటు దక్కుతుందన్నారు. దేశమంతా మోడీ మేనియా నడుస్తోందని, దక్షిణ భారతదేశం నుంచి మెజార్టీ స్థానాలు గెలవనున్నామని, ఎన్నికల్లో తెలంగాణ తరుపున 10 నుంచి 12 స్థానాలు గెలిచి మోడీకి బహుమతిగా ఇస్తామని చెప్పారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు మోడీకి ఆకర్షితులు అవుతున్నారని, ఇంకా కొందరు సీనియర్లు తమకు టచ్‌లో ఉన్నారని, వారితో చర్చలు జరుగుతున్నాయని, చర్చలు ముగిసిన అనంతరం వారిని పార్టీలో చేర్చుకుని ఎన్నికలకు వెళ్లుతామని తెలిపారు. తెలంగాణలో త్రిముఖ పోటీ లేదని జాతీయ పార్టీల మధ్య మాత్రమే ఉంటుందన్నారు. గత ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు ఇస్తామని చెప్పి అధికారం చేపట్టిన తరువాత పార్లమెంటు ఎన్నికల్లో 17 సీట్లు గెలిపిస్తేనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఆపార్టీ నేతలతు ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ గ్యారెంటీలు నమ్మరరని, ప్రధాని గ్యారెంటీని బలంగా నమ్ముతున్నారని పేర్కొన్నారు.

## మల్కాజ్‌గిరిలో పోటీ చేసి...

# తేల్చుకుందామా..?

## సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్..

హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. ఎమ్మెల్యే పదవికి తాను రాజీనామా చేస్తాను. సీఎం పదవికి రేవంత్ రాజీనామా చేయాలి. మల్కాజ్‌గిరి ఎంపీ స్థానంలో ఇద్దరం పోటీ చేద్దాం. మీ సిట్టింగ్ సీటు మల్కాజ్‌గిరిలోనే తేల్చుకుందాం.. సేఫ్ గేమ్ వద్దు.. డైరెక్ట్ ఫైట్ చేద్దామంటూ రేవంత్‌కు కేటీఆర్ సవాల్ విసిరారు. గతంలోనూ రేవంత్ సవాల్ చేసి పారిపోయారు. కొడంగల్, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సవాల్ చేసి రేవంత్ పారిపోయారు. సవాల్ చేసి పారిపోయే రేవంత్ రెడ్డి మాటకు విలువేముంది..? తనది మేనేజ్‌మెంట్ కోటా అయితే.. రాహుల్, ప్రియాంక గాంధీది ఏం కోటా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. రేవంత్‌ది పేమెంట్ కోటా.. డబ్బులిచ్చి పదవి తెచ్చుకున్నారు. పేమెంట్ కోటా కాబట్టే రేవంత్ ఢిల్లీకి పేమెంట్ చేయాలి. బిల్డర్లు, వ్యాపారులను బెదిరించి ఢిల్లీకి రేవంత్ కప్పం కట్టాలి. రేవంత్ సెస్‌పై త్వరలో బిల్డర్లు, వ్యాపారులు రోడ్డెక్కుతారు అని కేటీఆర్ పేర్కొన్నారు. మా ప్రభుత్వంలో కొన్ని తప్పులు జరిగి ఉండొచ్చు. ప్రభుత్వంలో అన్నీ సీఎం, మంత్రులకు తెలియాలని లేదు. తప్పులు జరిగాయనుకుంటే విచారించి చర్యలు తీసుకోండి. మార్చి 2 నుంచి బీఆర్ఎస్ ఎంపీ



అభ్యర్థిత్వాలపై కసరత్తు చేస్తాం. ఎంపీ అభ్యర్థిత్వాలపై కేసీఆర్ సమావేశాలు నిర్వహిస్తారని కేటీఆర్ తెలిపారు. మీ సిట్టింగ్ సిట్ మల్కాజ్ గిరిలో పోటీ చేసి తేల్చుకుందాం అని సవాల్ విసిరారు. గతంలోనూ రేవంత్ సవాల్ చేసి పారిపోయారని కెటిఆర్ ఆరోపించారు. కొడంగల్, జిహెచ్ఎంపి ఎన్నికల్లో సవాల్ చేసి రేవంత్ పారిపోయారని ఎద్దేవా చేశారు. సవాల్ చేసి పారిపోయే రేవంత్ రెడ్డి మాటకు విలువేముంది అని కెటిఆర్ ప్రశ్నించారు. కెటిఆర్‌కు రేవంత్ రెడ్డి విసిరిన సవాల్ పై ఇలా స్పందించారు.

## అక్రమ మైనింగ్ కేసు...

## సీబీఐ విచారణకు ఎస్పీ చీఫ్ అఖిలేశ్

# డుమ్మా!

న్యూఢిల్లీ: అక్రమ మైనింగ్ కేసులో సీబీఐ విచారణకు ఎస్పీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ డుమ్మా కొట్టనున్నారు. అంటే అవుననే అంటున్నాయి పార్టీ వర్గాలు. ఐదేళ్ల క్రితం నమోదైన కేసులో సాక్షమిచ్చేందుకు నేడు ఢిల్లీలోని తమ కార్యాలయానికి రావాలంటూ యూపీ మాజీ ముఖ్యమంత్రికి సీబీఐ నోటీసులు జారీచేసిన విషయం తెలిసిందే. నేడు తమ ముందు హాజరు కావాలంటూ ఆదేశించింది. అయితే అఖిలేశ్ విచారణకు హాజరుకావడం లేదని సమాజ్‌వాదీ పార్టీ వర్గాలు వెల్లడించాయి. 2012–13లో అఖిలేశ్ యాదవ్ గనుల శాఖ మంత్రిగా స్వల్పకాలం పనిచేసినప్పుడు ఈ–టెండర్ విధానాన్ని అతిక్రమించి నిబంధనలకు విరుద్ధంగా మైనింగ్ లీజులు మంజూరు చేశారని ఆరోపణ. ఒక పక్క గ్రీన్ ట్రిబ్యునల్ నిషేధం ఉన్నప్పటికీ 2012–16 మధ్య కాలంలో పలు గనుల లైసెన్స్‌లను అక్రమంగా రెన్యువల్ చేశారని అఖిలేశ్ ప్రభుత్వంపై వచ్చిన ఆరోపణలపై సీబీఐ విచారణ సాగిస్తున్నది.




త్వరలో జరగనున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే తనను వేధించడానికి బీజేపీ ఈ నోటీసులు జారీ చేయించిందని అఖిలేశ్ ఆరోపించారు.

# మారిశస్ లోని అగాలెగా దీవి లో క్రొత్త ఎయిర్‌స్ట్రిప్ ను మరియు జెట్టీని సంయుక్తంగా ప్రారంభించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, మారిశస్ ప్రధాని

"భారతదేశాని కి మారిశస్ ఒక చక్కని మిత్ర దేశం. ప్రారంభం అవుతున్న ప్రాజెక్టులు మన దేశాల మధ్య భాగస్వామ్యాన్ని మరింత గా వృద్ధి చెందింప చేస్తాయి"





**ఢిల్లీ (గరుడ వార్త) :** మారిశస్ లోని అగాలెగా దీవి లో క్రొత్త ఎయిర్‌స్ట్రిప్, ఇంకా సెయింట్ జేమ్స్ జెట్టీ ని, మరి అలాగే ఆరు సముదాయ అభివృద్ధి ప్రాజెక్టుల ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, మారిశస్ ప్రధాని ప్రవింద్ జగన్నాథ్ తో కలసి వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యం ద్వారా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుల ప్రారంభోత్సవం భారతదేశానికి, మారిశస్ కు మధ్య నెలకొన్న బలమైనటువంటి మరియు దశాబ్దాల చరిత్ర కలిగినటువంటి అభివృద్ధి ప్రధాన భాగస్వామ్యాని కి ఒక నిదర్శన గా ఉంది. అంతేకాకుండా, ఇది మారిశస్ కు మరియు అగాలెగా కు మధ్య మెరుగైన సంధానం ఏర్పడాలన్న డిమాండు ను నెరవేర్చడం, సముద్ర సంబంధి భద్రత ను పటిష్ఠ పరచడం లతో పాటు సామాజికపరమైన, ఆర్థికపరమైన అభివృద్ధి ని ప్రోత్సహించనుంది. ఉభయ నేతలు యుపిఐ మరియు రూపే కార్డు సేవల ను ఇటీవలే అంటే 2024 ఫిబ్రవరి 12 వ తేదీ నాడు ప్రారంభించిన దరిమిలా తాజాగా ఈ ప్రాజెక్టుల ప్రారంభాన్ని చేపట్టడం ప్రాముఖ్యాన్ని సంతరించుకొంది. మారిశస్ ప్రధాని ప్రవింద్ జగన్నాథ్ మాట్లాడుతూ... మారిశస్ లోని అగాలెగా దీవి లో ఆరు సముదాయ అభివృద్ధి ప్రాజెక్టుల తో పాటు, ఒక క్రొత్త ఎయిర్‌స్ట్రిప్ మరియు సెయింట్ జేమ్స్ జెట్టీ లను సంయుక్తం గా ప్రారంభించడం ద్వారా భారతదేశం, మారిశస్ లు ఈ రోజు న చరిత్ర ను లిఖిస్తున్నాయి అన్నారు. ఈ కార్యక్రమం ఇరు దేశాల మధ్య ఏర్పడిన మార్గదర్శక ప్రాయమైనటువంటి భాగస్వామ్యాని కి ఒక సంకేతం అని ప్రధాని శ్రీ జగన్నాథ్ అన్నారు.

## సంపాదకీయం

# గ్లోబల్ లీడర్స్‌లో అగ్రగామి

ప్రపంచంలో నరేంద్రమోదీకి మించిన జనాదరణ గల అంతర్జాతీయ నేత మరెవరూ లేరని అమెరికాకు చెందిన గ్లోబల్ డిసిషన్ ఇంటలిజెన్స్ ఏజెన్సీ మార్నింగ్ కన్సల్ట్ మరోసారి ప్రకటించడం ప్రతి భారతీయుడూ గర్వించదగ్గ విషయం. ప్రతి రెండు నెలలకూ సర్వే జరిపే ఈ సంస్థ నరేంద్రమోదీకి 78 శాతం ఆమోద యోగ్యత ఉన్నదని వెల్లడించింది. మోదీకి దరిదాపుల్లో మరే దేశ నేత కనపడకపోగా, మెక్సికో, అర్జెంటీనా అధ్యక్షుల జనాదరణ 65 శాతంలోపే ఉన్నది. మోదీకి జనాదరణ గల అంతర్జాతీయ నేతల్లో ప్రథమ స్థానం దక్కగా, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ 11వ స్థానంలోనూ, కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో 17వ స్థానంలోనూ, బ్రిటన్ ప్రధాని రిషీ సునక్ 20వ స్థానంలోనూ ఉన్నారు. రెండు నెలల క్రితం ఈ ఏజెన్సీ సర్వే జరిపినప్పుడు కూడా మోదీ 76 శాతం ఆధిక్యతతో అగ్రస్థానం సాధించారు. ఏ ప్రాతిపదికన మార్నింగ్ కన్సల్ట్ సంస్థ ఈ ఫలితాలు ప్రకటిస్తోంది? ఆధునిక దేశాల్లో నేతలు వివేక వంతంగా, వేగంగా, మెరుగైన విధంగా నిర్ణయాలు తీసుకోవడం ప్రాతిపదికగా ఈ సంస్థ నేతల పనితీరును బేరీజు వేస్తుంది. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వంటి ఆధునిక కొలమానాలు, హై ఫ్రీక్వెన్సీ డాటాను జోడించి ఏ దేశ నాయకుడు మెరుగైన, వేగవంతమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని అక్కడి ప్రజలు భావిస్తున్నారో సమాచారం సేకరిస్తుంది. దేశ అభివృద్ధి, మౌలిక సదుపాయాల నిర్మాణం విషయంలో మోదీలా త్వరితగతిన వేగవంతమైన నిర్ణయాలు తీసుకునే నేత ఎవరూ లేరని చెప్పేందుకు గత ఆరునెలలుగా రూ. లక్షల కోట్ల మేరకు మౌలిక సదుపాయాలను నిర్మిస్తున్న తీరే నిదర్శనం. సోమవారం ఒక్క రోజే ఆయన దేశంలో రూ. 41వేల కోట్ల విలువైన 2వేల రైల్వే మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. అంతకు ఒక్క రోజు ముందు వైద్య, రహదారి, రైల్వే, ఇంధన, పెట్రోలియం, సహజవాయువు, పర్యాటక రంగాలకు చెందిన రూ 48,100 కోట్ల మేరకు అభివృద్ధి ప్రాజెక్టులను ఆయన జాతికి అంకితం చేశారు. ఇందులో మంగళగిరిలో ఎయిమ్స్‌తో పాటు అయిదు ఎయిమ్స్‌లు ఉన్నాయి. విశాఖపట్టణంలో ఐఐఎం, తిరుపతిలో ఐఐటి, కర్నూల్‌లో ట్రిబుల్ ఐటీ కూడా మోదీ ప్రారంభించిన ఉన్నత విద్యాసంస్థల్లో ఉన్నాయి. అదే రోజు ద్వారకలో ఆయన రూ. 4150 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. దేశంలో అతి పొడవైన ద్వారకా సేతును ప్రారంభించడమే కాక. సముద్రంలో మునిగిపోయిన పురాతన ద్వారకా నగరిని సందర్శించేందుకు సముద్ర గర్భంలో మునిగి పూజలు జరపడం మోదీ సాహసానికి, భక్తి శ్రద్ధలకు నిదర్శనం. 73 సంవత్సరాల వయస్సులో ఆయన స్కూబా డైవింగ్ చేసి సముద్ర గర్భానికి చేరుకుని సుదీర్ఘ సమయం గడపడం చిన్న విషయం కాదు. 'నేను పురాతన ద్వారకా నగరిని సందర్శిస్తున్నప్పుడు నా కళ్లముందు 21వ శతాబ్దపు భవ్యభారతం కనపడింది. భారతదేశాన్ని వేగవంతంగా అభివృద్ధి చేయాలనే నా సంకల్పం మరింత బలపడింది..' అని మోదీ అన్నారు. అలాంటి సంకల్పం ఉన్నందు వల్లే ఇవాళ ప్రపంచ వ్యాప్తంగా భారతీయులే కాదు, పలు దేశాధినేతలు మోదీపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. మోదీ అడిగితే చాలు ప్రపంచంలో ఏ దేశాధినేతా కాదనలేదని చెప్పేందుకు అబూదాబీలో భారతీయులకోసం మందిరం నిర్మించేందుకు ఆ దేశ అధ్యక్షుడు మహమ్మద్ బిన్ అల్ నహ్యాన్ అంగీకరించడం నిదర్శనం. 2010లో మోదీ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు వెళ్లినప్పుడు అక్కడి భారతీయులకు ఆలయం నిర్మించాలనుకుంటున్నట్లు అభ్యర్థించినప్పుడు అందుకు తమ అధ్యక్షుడు ఆమోద ముద్ర వేసేందుకు కేవలం అయిదునిమిషాలు పట్టిందని ఆ దేశ దౌత్య సలహాదారు మహమ్మద్ గర్గాష్ ఇటీవల వెల్లడించారు. మోదీ అడగ్గానే ఒక భవ్య హిందూ మందిర నిర్మాణానికి అక్కడి ప్రభుత్వం భూమిని కేటాయించింది. ఇరు దేశాల మధ్య సంబంధాలు బలోపేతం అయ్యేందుకు ఈ నిర్ణయం దోహదం చేసిందని ఆయన చెప్పారు. అబుదాబీలో 27 ఎకరాల స్థలంలో స్వామి నారాయణ్ సంస్థ నిర్మించిన అక్షరధామ్ మందిరం మధ్య ప్రాచ్యంలోనే అతి పెద్ద మందిరం. అయోధ్యలో రామమందిరాన్ని ప్రారంభించిన నెల రోజుల్లోపే పది రోజుల క్రితం మోదీ ఈ మందిరాన్ని ప్రారంభించారు.


PARTICULARS OF OWNERSHIP IN RESPECT OF
**' GARUDA VAARTHA ' TELUGU DAILY**
FORM IV

| | | |
|---|---|---|
| 1. | Place of Publication | : Medchal-Malkajgiri |
| 2. | Periodicity of its Publication | : Daily |
| 3. | Printers's Name | : **VISHWANATH V** |
| | Nationality | : Indian |
| | Address | : D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal -Malkajgiri District |
| 4. | Publisher's Name | : **VISHWANATH V** |
| | Nationality | : Indian |
| | Address | : D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal -Malkajgiri District |
| 5. | Editor's Name | : **VISHWANATH V** |
| | Nationality | : Indian |
| | Address | : D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal -Malkajgiri District |
| 6. | Names and addresses of individuals who own the newspaper Ownership | : **VISHWANATH V** D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal -Malkajgiri District |

I, **VISHWANATH V,** hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-
Place: Medchal-Malkajgiri. **VISHWANATH V**
Date: 01/03/2024 Publisher.


# యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి కొరకు ప్రత్యేక సమావేశం




**శామీర్ పేట (గరుడ వార్త) :** ప్రభుత్వ భూములను పరిరక్షించే బాధ్యత అధికారుల దేనని జగన్ గూడ మాజీ సర్పంచ్ చందుపట్ల విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం మూడుచింతలపల్లి మండలం జగన్ గూడా గ్రామంలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జగన్ గూడ గ్రామంలోని గ్రామకంఠం భూమిని(తోట బావి) నందు యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారిచే క్రీడా మైదానంలో వాకింగ్ ట్రాక్. యువకులకు వ్యాయామం చేసుకోవడానికి ఓపెన్ జిమ్, మహిళలు బతుకమ్మలు వేసుకోవడానికి హౌస్ ఏర్పాటు, ఆ స్థలం చుట్టూ పూల మొక్కలు ఔషధ మొక్కలు నాటి అందంగా తీర్చిదిద్దినందుకుగాను యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని చెప్పారు. ఇంకా ఈ స్థలంలో చిన్నారులు ఆడుకునేందుకు ఆట పరికరాలు ఏర్పాటు చేయవలసిందిగా సంస్థ ప్రతినిధులను కోరుతున్నామని అన్నారు. గ్రామ కంఠం భూమిలో అప్పటి కలెక్టర్ చొరవతో బతుకమ్మ ఘాటును క్రీడామైదానం ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రస్తుతం ఆ భూమిని అధికారులు పరిరక్షించవలసిందిగా హరితహారంలో భాగంగా మొక్కలు నాటించాలని కోరారు. అనంతరం మూడుచింతలపల్లి మండల తహసిల్దార్ జగన్ గూడా గ్రామ ప్రత్యేక అధికారి వెంకటనరసింహారెడ్డి మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయుటకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. గ్రామ కంఠం భూమికి సంబంధించిన వివరాలను తెలుసుకొని ఆదిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడుటకు తాము కృత నిశ్చయంతో ఉన్నట్లు చెప్పారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందిని, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను ఈ సందర్భంగా సన్మానించారు. మూడుచింతలపల్లి మండలానికి నూతనంగా విచ్చేసిన తహసిల్దార్ వెంకట నరసింహారెడ్డిని మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వే ఆఫ్ యునైటెడ్ హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శి మనీ, మాజీ ఉపసర్పంచ్ బుద్ధి శ్రీనివాస్. మాజీ వార్డు సభ్యులు జహంగీర్, అనిల్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సోలార్ రూఫ్ టాప్ పథకం పోస్ట్ ఆఫీస్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు: మేడ్చల్ జిల్లా పోస్టల్ అధికారి.జి సంపత్ రెడ్డి



**శామీర్ పేట (గరుడ వార్త) :** ముఫ్త్ బిజిలి పథకం కొరకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని ఏ పోస్ట్ ఆఫీస్ లోనైనా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తపాలా శాఖ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా పోస్టల్ అధికారి జి. సంపత్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ఇండ్ల పైకప్పులపై సోలార్ ప్లాంట్లను అమర్చనున్నారని తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలో గల అన్ని పోస్ట్ ఆఫీసుల యందు రూ.300 యూనిట్ల ఉచిత విద్యుత్ ని కేంద్రం ప్రవేశ పెట్టిన ప్రధానమంత్రి సూర్యఘర్, ముఫ్త్ బిజిలి యోజన పథకం రిజిస్ట్రేషన్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఇండ్లకు సబ్సిడీతో సోలార్ రూఫ్ టాప్ ప్లాంట్లను నిర్మించి ఇచ్చి నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే ఈ పథకానికి పోస్ట్ ఆఫీస్ అధ్వర్యంలో రిజిస్ట్రేషన్లు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ పథకంకు 1.80 లక్షలు కాగా ఇందులో రూ .78 వెలు సబ్సిడీ ఉంటుందని చెప్పారు. ఆసక్తి గల వినియోగదారులు పోస్టల్ సిబ్బందికి తమ వివరాలు అందిస్తే వారు ఆన్ లైన్లో నమోదు చేస్తారని వివరించారు. ఆన్ లైన్లో నమోదు అయ్యాక సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తారని ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు మీ సమీప పోస్ట్ ఆఫీసులో సంప్రదించగలరు అని పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగాలకు ఇద్దరు పిల్లల నియమాన్ని సమర్థించిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ: ప్రభుత్వ ఉద్యోగాలకు ఇద్దరు పిల్లల కన్నా ఎక్కువ మంది ఉండరాదన్న రాజస్థాన్ ప్రభుత్వ నియమాన్ని సుప్రీం కోర్టు సమర్థించింది. ఆ నియమం వివక్షపూరితం, రాజ్యాంగ విరుద్ధం కాదని కూడా స్పష్టం చేసింది. రాజస్థాన్ వివిధ సర్వీసుల(సవరణ) నియమాలు, 2001 ఇద్దరు కన్నా ఎక్కువ పిల్లలున్న వారిని ప్రభుత్వ ఉద్యోగానికి అనర్హులను చేసింది. ఎక్స్-సర్వీస్ మ్యాన్ రామ్ జీ లాల్ జాట్ 2017లో మిలిటరీ నుంచి రిటైర్ మెంట్ అయ్యాక రాజస్థాన్ పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగానికి 2018 మే 25న దరఖాస్తు చేసుకున్నాడు. అయితే సుప్రీంకోర్టు అతడి అప్పీల్ ను కొట్టిపారేస్తూ ఇద్దరు పిల్లల నియమాన్ని ఖరారు చేసింది. న్యాయమూర్తి సూర్య కాంత్ నేతృత్వంలోని న్యాయపీఠం ఇద్దరు పిల్లల నియమానికి అనుకూలంగా తీర్పునిచ్చింది. ధర్మాసనంలోని న్యాయమూర్తులు దీపంకర్ దత్తా, కెవి. విశ్వనాథన్ లు కూడా ఇద్దరు పిల్లల నియమం వివక్షపూరితం, రాజ్యాంగ విరుద్ధం కాదని సమర్థించారు. కోర్టు జోక్యం చేసుకోవలసిన అవసరం కూడా లేదని స్పష్టం చేశారు.



# పట్టణాల నుంచి పల్లెలకు వలసలు పెరిగే రోజులు వస్తాయ్: కేంద్ర మంత్రి గడ్కరీ



నిజామాబాద్ : కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల రూపురేఖలు మారుతున్నాయని కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బిజెపి సంకల్ప యాత్ర ముగింపు సభలో ఆయన మాట్లాడారు. రైతులు కేవలం వ్యవసాయం చేయడమే కాదు.. ఆధునిక భారత నిర్మాణంలోనూ క్రియాశీల పాత్ర పోషిస్తున్నారని, రాబోయే రోజుల్లో పట్టణ ప్రాంతాల ప్రజలు ఉపాధి అవసరాల కోసం పల్లెలకు వచ్చే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. రైతులు ఇప్పుడు పంటలు పండించడమే కాదు..చెకు ఉత్పత్తులతో ఇథనాల్ తయారీ చేస్తున్నారని అన్నారు. బియ్యం, మొక్కజొన్న బార్లీ నుంచి ఇథనాల్ తయారీ జరుగుతుందన్నారు. తన వద్ద ఇథనాల్‌తో నడిచే ఆధునిక వాహనాలున్నాయని గడ్కరీ తెలిపారు. రాబోయే రోజుల్లో పెట్రోల్ ఉత్పత్తుల దిగుమతి తగ్గి ఆ ఆదాయం రైతుల చేతిలో వెళ్లబోతుందన్నారు. నీటి నుంచి కూడా నైట్రోజన్ తయారవుతుందంటే ప్రపంచంలో మూడో ఆర్థిక దేశంగా ఎదగాలనే మోదీ కలలు నెరవేరబోతున్నాయని అన్నారు. గతంలో రైతులు పండించిన పంటలకు మద్దతు ధర అందక ఆత్మహత్యలకు పాల్పడ్డారని, కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. మహారాష్ట్రలోని ఇంగోలి వద్ద ఎంపి స్వయంగా పసుపు ఫ్యాక్టరీ స్థాపించారని, ఆ ప్రాంతంలో పసుపు సాగు బాగా పెరిగిందని అందుకే అక్కడ డ్రై పోర్టు నిర్మిస్తున్నారని అన్నారు. గ్రామాల్లో రవాణా వ్యవస్థను మరింత ఆధునికరిస్తున్నామని, కశ్మీర్ నుంచి కన్యా కుమారి దాకా వేలాది కోట్లతో రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. తెలంగాణలో రహదారుల కోసం గడిచిన పదేళ్లుగా రెండు లక్షల కోట్ల రూపాయలు వెచ్చించామని గుర్తు చేశారు. వాజపేయి హయాంలో తానిచ్చిన నివేదిక ఆధారంగానే ప్రధానమంత్రి గ్రామీణ్ సడక్ యోజన అమల్లోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ హయాంలో గ్రామీణ వ్యవస్థ కుప్పకూలిందని, గ్రామాల నుంచి యువత ఉపాధి కోసం పట్టణాలకు వలస వెళ్లారని ఆయన గుర్తు చేశారు. స్థానిక ఎంపి ధర్మపురి అర్వింద్ మాట్లాడుతూ.. జిల్లా రైతుల 35 ఏళ్ల పసుపు బోర్డు కలను మోదీ సర్కార్ నెరవేర్చిందని అన్నారు. దేశంలో మూతపడిన అనేక చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించారని, అలాగే నిజాం షుగర్ ఫ్యాక్టరీ సైతం తెరిపించాలని కేంద్ర మంత్రిని కోరారు.

# ఫీజు బకాయిలు రూ.5 వేల కోట్లు చెల్లించండి

హైదరాబాద్ : రాష్ట్రంలోని 20 లక్షల మంది ఇంజనీరింగ్, మెడిసిన్, పిజి, డిగ్రీ విద్యార్థుల మొత్తం ఫీజు బకాయిలు 5వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు విజ్ఞప్తి చేశారు. ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో బిసి ప్రతినిధి బృందం గురువారం ఉప ముఖ్యమంత్రిని కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా రాష్ట్ర కాలేజీ కోర్సులు చదివే ఎస్సి, ఎస్టి, బిసి విద్యార్థుల 5వేల కోట్ల ఫీజుల బకాయిలు ప్రభుత్వం చెల్లించడం లేదని తెలిపారు. దీంతో విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం బడ్జెట్ సకాలంలో విడుదల చేయక పోవడంతో కాలేజ్ యాజమాన్యాలు విద్యార్థులను ఫీజులు కట్టాలని వత్తిడి చేస్తున్నారని, క్లాసులు నుంచి బయటకు పంపి ఎండలో నిలబెట్టి అవమాన పరుస్తున్నారని తెలిపారు. కోర్సు పూర్తయిన వారికి సర్టిపికెట్లు ఇవ్వడం లేదన్నారు. దీని వల్ల బిఇ, బిటెక్, ఫార్మసి, ఎంటెక్, ఎంబిఎ, ఎంసిఎ, పిజి, డిగ్రీ కోర్సులు



పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. . మొత్తం ఫీజులు విద్యార్థులు కట్టిన తర్వాతనే సర్టిఫికెట్లు ఇస్తామంటున్నారని అన్నారు. రెండవ సంవత్సరం, మూడవ సంవత్సరం విద్యార్థులకు కూడా ఫీజులు కట్టాలని వత్తిడి తెస్తున్నారని, ప్రభుత్వం మంజూరు చేసిన తర్వా త విద్యార్థులకు వాపస్ ఇస్తామని, ఫీజులు కట్టలేక పోతే క్లాసులకు రానివ్వటం లేదుదని తెలిపారు.

## వైభవంగా సమతాకుంభ్ బ్రహ్మోత్సవాలు.. కన్నుల పండువగా రథోత్సవం, చక్రస్నానం





సమతాకుంభ్ 2024 బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఇవాళ రథోత్సవం, చక్రస్నానం కన్నుల పండువగా సాగింది. రథారూఢుడైన భగవంతుడికి విరజా పుష్కరిణిలో చేయించిన చక్రస్నానం నేత్రపర్వంగా జరిగింది.

మరో విశేషోత్సవం రథోత్సవం. ఆ భగవంతుడిని దర్శించుకున్న భక్తులు కర్మబంధముల నుంచి విముక్తులై పవిత్రులయ్యారు. గురువారం ఉదయం త్రిదండి చినజీయర్ స్వామి ఆధ్వర్యంలో అర్చకస్వాములు, ఋత్వికులు, వేద విద్యార్థులు కలిసి ధాన్యం చేశారు. స్వామివారు అష్టాక్షరీ లఘుజప విధానాన్ని అనుగ్రహించారు. ధాన్యం తర్వాత ఆరాధన, సేవాకాలం, శాత్తుముఱై పూర్తి చేసుకుని, వేద విన్నపాలతో యాగ కార్యక్రమం జరిపించారు. త్రిదండి చినజీయర్ స్వామివారు భక్తులందరికీ స్వయంగా తీర్థాన్ని అనుగ్రహించారు. నిత్యపూర్ణాహుతి కార్యక్రమం తర్వాత బలిహరణ, వేదవిన్నపాలు చేశారు. వేదవిన్నపాలు పూర్తికాగానే వేదికపై త్రిదండి చినజీయర్ స్వామి సమక్షంలో 18 దివ్యదేశాధీశులకు తిరుమంజన సేవ జరిపించారు.

**ఈ రోజు రథోత్సవం విశిష్ఠత**


ఈ రథంలో విశేషం ఉంది. శ్రీరంగంలో ఉండే ప్రణవాకార విమానంలా మన సమతామూర్తి స్ఫూర్తి కేంద్రంలో ఉన్న రథానికి కూడా ప్రణవాకార విమాన గోపురం ఉండడమే ఆ విశేషం. చుట్టూరా దేవతామూర్తులు, ఆళ్వార్లు, ఆచార్యులు, చతుర్ముఖ బ్రహ్మ, అనేక రకముల శిల్పకళా సౌందర్యానికి కాణాచిలా ఉండటం ఈ రథం ప్రత్యేకత. భగవంతుడు రథమునే తన వాహనంగా చేసుకుని రథంలోకి వేంచేస్తాడు. రథంలో వేంచేసిన ఆ భగవంతుడిని దర్శిస్తే మనం పవిత్రులమవుతాం. ఆ తత్త్వాన్ని భావిస్తూ రథారూఢుడైన భగవంతుడిని దర్శిస్తే కర్మబంధముల నుండి విముక్తులవుతామని శాస్త్రములు చెబుతున్నాయి. ముందుగా రథములో శ్రీరామచంద్ర ప్రభువు వేంచేశారు. తర్వాత 108 దివ్యదేశ శ్రీమూర్తులలో నుండి మొదటి దివ్య దేశ పెరుమాళ్ళు శ్రీరంగనాథుడు, అంతిమ దివ్యదేశ పెరుమాళ్ళు శ్రీ వైకుంఠనాథుడు వేంచేశారు. శాస్త్ర నియమానుసారంగా మొదటి, చివరి వారిని ఏకత్ర చేరిస్తే, మధ్యలోని అందరూ పెరుమాళ్ళు కూడా చేరుతారట. వ్యాకరణ శాస్త్రానుసారం "ఆదిరంతేన సహేతా" ఆది అంతములను కలుపుట. శ్రీసుదర్శన భగవానుడు కూడా రథంలోకి వేంచేశారు. గరుడ భగవానుడు, బ్రహ్మతో పాటు విశ్వకర్మ ముందు ఉండడం విశేషం. భగవంతుడు రథంలోకి ప్రవేశించగానే దేవతలకి సాత్విక బలిహరణ జరిగింది. తర్వాత గోవింద నామాలతో, సంకీర్తనలతో, భాజా భజంత్రీలతో, కోలాట నృత్యములతో భక్తులు వెంటరాగా త్రిదండి చినజీయర్ స్వామివారు రథయాత్రను ప్రారంభించారు. రథము యాగశాలకు చేరుకున్నాక పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. తర్వాత సమతా ప్రాంగణం ప్రవేశవాటికకు ప్రక్కనున్న ద్వారం గుండా విరజా పుష్కరిణికి రథయాత్ర చేరింది.

**ఈ రోజు చక్రస్నానం విశిష్ఠత**

రథారూఢుడైన భగవంతుడు చక్రస్నానం కోసం విరజాపుష్కరిణికి చేరుకున్నారు. శ్రీరంగనాథుడు, శ్రీవైకుంఠనాథుడు, శ్రీరామచంద్రప్రభువు, సుదర్శన భగవానుని పుష్కరణిలో స్నానమాడి, ఆ జలాలను పవిత్రం చేయుమని ఆజ్ఞాపించగా, సుదర్శన భగవానుని మన అర్చక స్వాములు పవిత్ర మంత్రోచ్చారణలతో పుష్కరణిలో స్నానం ఆడించారు. భగవంతుడికి ఆ జలాలతో అభిషేకం జరిగింది. తర్వాత త్రిదండ్రి చినజీయర్ స్వామివారు, శ్రీమాన్ రామేశ్వరరావు, భక్తులంతా అవభృథ స్నానం ఆచరించారు. ఈ పవిత్ర కార్యక్రమం తర్వాత పెరుమాళ్లు తమ తమ స్థానాలకు వేంచేశారు. అలాంటి వైకుంఠ పుష్కరిణి అష్టగుణ ఆవిష్కరణ కలిగిన పుష్కరణిలో స్నానమాడితే మళ్లీ జన్మ ఉండదంటారు. అలాంటి అదృష్టాన్నది మనకందరికీ కలిగించిన మహనీయులు త్రిదండి చినజీయర్ స్వామి.

సాయంత్రం శ్రీమద్వైష్ణవం 108 దివ్యదేశాల వైభవం-శ్రీమతి శంకరాభరణం మంజుభార్గవి, హీరోయిన్ శ్రీలీల నృత్య ప్రదర్శన కన్నులపండువగా సాగింది.

# సామాన్యుడి ఇంటి కలను కాలరాస్తున్న 'రియల్' దందా...!




ప్రతి కుటుంబానికి కనీస విస్తీర్ణంలో తలదాచుకునే ఒక గూడునిచ్చేందుకు ఉపయోగపడాల్సిన నివాస భూమి నేడు కొందరికి మాత్రమే విపరీతమైన లాభాలు గడించిపెట్టే పెట్టుబడిగా మారింది. స్తోమత ఉన్నవారే సొంతం చేసుకోగల ఆస్తిగా, విలాస వస్తువులా తయారైంది. అధికారులు, పదవుల్లో ఉన్నవారికి డబ్బు కురిపించే కల్పవృక్షంలా, ప్రభుత్వానికి పెద్ద ఎత్తున పన్నుల ద్వారా ఆదాయ వనరుగా రూపుదాల్చింది. దీనికి ప్రభుత్వ విధానాలూ, ప్రజల ఆచరణా రెండూ కారణమే! 1990ల తరువాత సరళీకృత ఆర్థిక విధానాలూ, ప్రైవేటీకరణ ఫలితంగా ఇల్లు కలిగి ఉండటం అన్నది ఒక హక్కుగా గాక, మార్కెట్ శక్తుల దయాదాక్షిణ్యాల మీద, ప్రజల సామాజిక, ఆర్థిక స్థితి మీద ఆధారపడే పరిస్థితి వచ్చింది. అభివృద్ధి అన్నది పట్టణీకరణకు పర్యాయపదంగా మారింది. భూమి మీద శ్రమతో పంటలు పండించడం, సంపద సృష్టించడం పోయి, భూమి స్వభావాన్ని మార్చి విలువ పెంచడం ద్వారా సంపద సృష్టించే విధానం పెరిగింది. సరైన సమయంలో, సరైన ప్రదేశంలో, సరైన సమాచారంతో తగినంత భూమి సంపాయిస్తే చాలు, ప్రభుత్వ విధానాలతో, మార్కెట్ శక్తులతో ఆ భూమి విలువ దానంతటదే పెరుగుతూ ఉంటుంది. కాని, కోట్లాది మంది అసంఘటిత శ్రామికులకు మాత్రం ఇంటి కోసం భూమి ఉండదు, భూమి కొనే స్థోమతా ఉండదు, బ్యాంకు నుండి అప్పు తీసుకునే పరపతీ ఉండదు. వారికి సొంత ఇల్లు సమకూరేది కేవలం ప్రభుత్వాల దయాదాక్షిణ్యాల మీదనే! భూమి తక్కువ ధరకే అందరికీ దొరికేసే విధాన వ్యవస్థ ఉంటే మార్కెట్ శక్తుల చేతులు కట్టేసినట్టేననీ, భూమి సంపూర్ణ విలువను చేరకుండా అడ్డుకుంటే సంపద సృష్టి, వృద్ధి రేటు తగ్గుతుందని సరళీకరణ వాదిస్తుంది. ఆ వాదన ప్రకారం భూమిపై ప్రభుత్వ ఆంక్షలు ఎత్తివేసి, పూర్తిగా మార్కెట్ శక్తులకు వదిలివేయాలి, అప్పుడే అభివృద్ధి. ఆ క్రమంలో అత్యంత పేదల అవసరాలను తీర్చడానికి వాళ్ళను లక్ష్యంగా చేసుకున్న పథకాలు, లేదా కొన్ని వెసులుబాటులు ఉంటే చాలు. ఈ వాదనకు అనుగుణంగానే పట్టణ భూ గరిష్ఠ పరిమితి (సీలింగ్) చట్టాన్ని 1999లో దేశం మొత్తం మీద, 2008లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్?లోనూ ఎత్తి వేశారు. ఆ తరువాత నగరాల్లో, పట్టణాల్లో భూమి విలువకు రెక్కలు వచ్చాయి. పెరుగుతున్న ధరలతో వ్యవసాయ భూములు ప్లాట్లు, లేఅవుట్లుగా అయ్యి, లావాదేవీలు విపరీతంగా పెరిగాయి. ఈ క్రమంలో భూముల విలువ పెరుగుతుందని భూమి ఉన్నవాళ్లు మురిసిపోతే, పన్నుల ఆదాయం పెరుగుతుందని ప్రభుత్వాలు మురిసిపోయాయి. అంతేతప్ప పేదలు, సామాన్యులకు ఎప్పటికీ భూమి కొనలేని పరిస్థితి ఏర్పడిందన్న సోయి ఎవ్వరికీ లేకపోయింది. గ్రామం లేదా పట్టణంలోని అందరి ఉమ్మడి సంక్షేమం గురించి పని చేయాల్సిన పరిపాలన, కట్టుబాటు వ్యవస్థలు కరిగిపోయాయి. ఆ వ్యవస్థల ప్రతినిధులైన సర్పంచులు, వార్డు మెంబర్లు, కౌన్సిలర్లు వంటివారు తామే బ్రోకర్లుగా తయారై ఆయా ప్రాంతాల భూములను ముక్కలు చేసి అమ్మడంలో పోటీ పడటం మొదలుపెట్టారు. ఈ రోజున గ్రామాలలో వ్యవసాయం చేస్తూ స్థిరపడ్డామని చెప్పేవారికన్నా రియల్ ఎస్టేట్ చేసి స్థిరపడ్డామని చెప్పేవారే ఎక్కువ! పేదల, సామాన్యుల నివాస అవసరాలకు పట్టణాల్లో కొంత భూమి అందుబాటులో ఉంచడానికి, పట్టణ భూమి సీలింగ్ చట్టం ఎత్తివేసిన 2008 సంవత్సరంలోనే కొన్ని రక్షణలు కూడా కల్పించారు. ప్రభుత్వం చేపట్టే పేదల ఇండ్ల పథకాలకు తోడు, ప్రతి లే అవుట్, ఉమ్మడి గృహ సముదాయాల్లో ఖచ్చితంగా కొంత శాతం భూమిని ఆర్థికంగా బలహీన వర్గాలకు (5 శాతం), అల్పాదాయ వర్గాల ఇళ్ల స్థలాలకు (10 శాతం), మధ్య ఆదాయ వర్గాలకు (10 శాతం) రిజర్వు చేయాలనే నిబంధన ఆయా మాస్టర్ ప్లాన్ నిబంధనలలో చేర్చారు. అందులో అప్పటి హైదరాబాదుకు సంబంధించి హుడా, అవుటర్ రింగ్ రోడ్ ప్రాంతం, విమానాశ్రయ అభివృద్ధి ప్రాంతం ఉన్నాయి. ఆ తరువాత 2012 లో రాష్ట్ర వ్యాప్తంగా వర్తించే విధంగా బిల్డింగ్ నియమాల్లో కూడా సదరు నిబంధనలు చేర్చారు. కాలక్రమంలో బిల్డర్లు, డెవలపర్లకు పై విధమైన రిజర్వేషన్లకు బదులు 5కిమీ పరిధిలో ఆయా వర్గాలకు అంతే విస్తీర్ణం భూమిని కేటాయించే వెసులుబాటు కూడా కల్పించారు. అయితే ఈ రక్షణలు అసలు అమలుకే నోచుకోలేదు. 2008 నుండి 2013 వరకు పేదలకు అనుకూలమైన నిబంధనల ఉత్తర్వులు ఎప్పుడు వచ్చినా, వెంటనే రియల్ ఎస్టేట్ సంస్థల సంఘాలు, ప్రతినిధులు ప్రభుత్వ పెద్దలను కలవడం, రియల్ ఎస్టేట్ రంగం వృద్ధికి ఆ నిబంధనలు అడ్డుగా ఉన్నాయని నివేదించడం, వెంటనే ఆయా ప్రభుత్వాలు జీవోల ద్వారా ఆ నిబంధనలను సవరించుకుంటూ రావటం, ఇలా ఎప్పటికప్పుడు పేదల ఇళ్ల కోసం ఉంచాల్సిన భూమి శాతాన్ని తగ్గించటం ఆనవాయితీగా మారింది. ముందుగా మధ్యస్థ ఆదాయ వర్గాల కోసం ఉంచాల్సిన 10 శాతం నిబంధన తీసివేశారు. తరువాత అల్పాదాయ వర్గాల కోసం ఉంచాల్సిన 10 శాతం వాటాను 5 శాతానికి తగ్గించారు. చివరకు బిల్డింగ్ నిబంధనలు సవరించి, పేదలకు ఖచ్చితంగా ఉంచాల్సిన విస్తీర్ణానికి బదులుగా షెల్టర్ ఫీజుగా చదరపు మీటరుకు కొంత రుసుము చెల్లిస్తే సరిపోయే విధానాన్ని మాత్రమే ఉంచారు. అయితే గత పదేళ్ళల్లో ఆ రుసుము అసలు చెల్లిస్తున్నారా, ఎంత వసూలైంది, దాని ద్వారా పట్టణాల్లో పేదల ఇళ్ల కోసం ఎంత ఖర్చుపెట్టారు అనే లెక్కలు ఎక్కడా లేవు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రియల్ ఎస్టేట్ రంగ ప్రతినిధుల కోరిక మేరకు 2016లో అప్పటి ప్రభుత్వం ఏకపక్షంగా లేఅవుట్ నిబంధనలలో పేద, అల్పాదాయ, మధ్యాదాయ వర్గాలకు ఉంచిన అవకాశాలను పూర్తిగా తొలగించి వారి ప్రయోజనాలకు పాతర వేసింది. పేదలకు ఇళ్లు కల్పించడానికి ఏకైక ప్రత్యామ్నాయంగా తెచ్చిన డబుల్ బెడ్ రూం ఇళ్ల పథకం ఎంతవరకు ఇల్లు లేని పేదల అవసరాలు తీర్చిందో అందరికీ తెలిసిందే. గత పదేళ్ళల్లో ప్రభుత్వ విధానాలతో, భూముల వేలాలతో హైదరాబాద్ చుట్టూ భూముల విలువ అసహజంగా, విపరీతంగా పెరగడంతో రియల్ ఎస్టేట్ రంగంలో భాగమైన భూమి యజమానులు, రియల్ ఎస్టేట్ సంస్థలు, బిల్డర్లు, డెవలపర్లు, మధ్య దళారీలు, మరీ ముఖ్యంగా రెవెన్యూ, పట్టణాభివృద్ధి శాఖల్లోని ఉద్యోగులు, అధికారులు, ప్రభుత్వ పెద్దలు అంతులేని సంపదను పోగేసుకున్నారు. హెచ్.ఎం.డి.ఎ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ అందుకు ఓ చిన్న ఉదాహరణ. ఇటువంటి బాలకృష్ణలు రాష్ట్రవ్యాప్తంగా వందలాదిమంది ఉంటారు. మరో పక్క ఉండటానికి సొంత ఇల్లు లేని వారు లక్షల్లో పెరుగుతున్నారు. 2014లో ప్రభుత్వం చేసిన సకల కుటుంబ సర్వే లెక్కల ప్రకారమే దాదాపు 30 లక్షల కుటుంబాలకు సొంత ఇళ్లు లేవు. ఇప్పుడు ఆ సంఖ్య దాదాపు రెట్టింపైంది. దానికి ఈ మధ్య ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలాలకు వచ్చిన దరఖాస్తులే సాక్ష్యం. ఇప్పటికైనా రాష్ట్రంలోని ప్రతి కుటుంబం కనీస వసతులతో గౌరవప్రదంగా నివసించగలిగేలా ఒక సమగ్రమైన ప్రజా నివాస/ ఆవాస విధానం అవసరం. కేవలం డబుల్ బెడ్ రూం, ఇందిరమ్మ ఇళ్లు, స్థలాల పథకాలు సరిపోవు. లేఅవుట్లలో రిజర్వేషన్, భూముల ధరల నియంత్రణ, అర్హులకు ఉచిత ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం, తక్కువ అద్దెతో పని ప్రదేశానికి దగ్గరలో ఇళ్ల లభ్యత, ప్రభుత్వ స్థలాల వినియోగం వంటి అంశాలు అందులో ఉండాలి. అవుటర్ రింగ్ రోడ్డు వరకు పట్టణం, అక్కడ నుండి ప్రాంతీయ రహదారి వరకు శివారు ప్రాంతం, దాని అవతల అంతా గ్రామీణ జోన్ వంటి ఏకపక్ష నిర్ణయాలు కాకుండా, వివిధ వర్గాలతో చర్చించి, అసలు రాష్ట్రానికి సంబంధించి సమగ్ర వ్యవసాయ, నివాస, అటవీ, సామూహిక అవసరాల భూ విధానం, పట్టణీకరణ విధానం తీసుకురావాలి.

# సైన్సుకు దేశంలో గడ్డుకాలం!

భారత ప్రభుత్వం వారి డిపార్టుమెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మూడు ముఖ్యమైన సైన్స్ అకాడెమీలకు నిధులు సమకూరుస్తుంది. అవి 1. ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడెమీ (ఐఎన్ఎస్ఎ) 2. నేషనల్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్, ఇండియా (ఎన్ఎఎస్ఐ) 3. ఇండియన్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్ (ఐఎఎస్) ఈ మూడూ స్వయం ప్రతిపత్తి గల సంస్థలు. ఈ దేశ ప్రజలకు ఉపయోగకరమైన పరిశోధనలు చేయడం వీటి ధ్యేయం! అంతేకాదు, దేశంలో ఉత్తమ పరిశోధనలు చేస్తూ, సమాజానికి మేలు చేస్తున్న శాస్త్రజ్ఞుల్ని గుర్తించడం, వారికి అవార్డులు ప్రకటించి ప్రోత్సహించడం వీటి ఉద్దేశం. ఇందులో మూడవది ఇండియన్ అకాడెమీ ఆఫ్ సైన్సెస్ (ఐఎఎస్) అవార్డులు ప్రకటించదు. కాని, మొదటి రెండు దేశ వ్యాప్తంగా శాస్త్ర, సాంకేతిక, విద్య, ఆరోగ్య రంగాలలో కొన్ని వందల సంఖ్యలో ప్రతి యేటా అవార్డులు ప్రకటిస్తోంది. పాఠశాల, కళాశాల, విశ్వవిద్యాలయాల సిలబస్ లోంచి వైజ్ఞానిక విషయాలు, చారిత్రక అంశాలు తొలగించి తమ హిందూత్వ ఎజెండాను అమలు పరచాలనుకుంటున్న ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం 'విజ్ఞాన్ ప్రసార్' లాంటి గొప్ప వైజ్ఞానిక సంస్థను కూడా మూసేసింది.

అంటే వైజ్ఞానిక స్పృహకు దేశంలో తలుపులు మూసేసింది. వీటన్నిటిని ప్రారంభించి, ప్రోత్సహించింది భారత తొలి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ గనక, ఆయనపై వున్న వ్యక్తిగత కక్ష కారణంగానే వైజ్ఞానిక సంస్థలు మూసివేయడం, వాటికి ప్రతి యేటా ఇవ్వాల్సిన నిధులు అందివ్వక పోవడం చేస్తున్నారేమో ఇటీవల జవహర్ లాల్ నెహ్రూ మ్యూజియం పేరు మార్చి పి.ఎం. మ్యూజియం అని ప్రకటించడం మనకు తెలుసు. ఎలాగైనా సరే ఎక్కడా నెహ్రూ పేరు వినపించకుండా చేయాలని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కంకణం కట్టుకున్నట్టుగా వుంది. ఇంతటితో ఆగకుండా ప్రతి యేటా శాస్త్రవేత్తలకు ఇచ్చే అవార్డులను కూడా రద్దు చేసింది. 2022లో సుమారు 300 సైన్స్ అవార్డులను రద్దు చేసిన శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ, ఈ సంవత్సరం మరో ముందడుగు వేసి, 92 సైన్స్ అవార్డుల్ని రద్దు చేసింది. ఇలాంటి విషయాలకు పత్రికలు, మీడియా విస్తృత ప్రచారమివ్వవు. అందువల్ల సామాన్య జనానికి విషయాలు తెలియవు.

కేంద్ర ప్రభుత్వ నిధులు అందుకుంటున్న అకాడెమీలు ఇచ్చే అవార్డులు ఇకపై కొనసాగించరాదని ఈ ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రభుత్వం భావించింది. యువ శాస్త్రవేత్తలు, సైన్స్ టీచర్లు, లెక్చరర్లు, జాతీయ అంతర్జాతీయ స్థాయి కలిగిన సైంటిస్టుల కోసం వివిధ స్థాయిల్లో ఇస్తున్న పలు రకాల అవార్డులన్నీ ఇప్పుడు రద్దయిపోయాయి. తమకు దక్కాల్సిన గుర్తింపుల్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసినందుకు వివిధ పరిశోధనాశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో పని చేసే శాస్త్రవేత్తలు, ప్రొఫెసర్లు, పరిశోధక విద్యార్థులు అందరూ ఆందోళన పడడం, పెద్ద ఎత్తున తమ నిరసనలు




తెలియజేయడం మామూలే! అయితే ఈ కేంద్ర ప్రభుత్వానికి ఎప్పుడు ఏ విషయంలో చీమ కుట్టింది గనుకా? గతంలో పద్మశ్రీలు, పద్మభూషణ్‌లు, సాహిత్య అకాడెమీ అవార్డుల్ని (అవార్డు వాపసీ) ప్రస్తుత ప్రభుత్వానికి తిప్పి కొట్టినప్పుడే ఈ ప్రభుత్వం సిగ్గు పడలేదు. ఇక ఇప్పుడు పడాలని ఎందుకు అనుకుంటుందీ? ఇక మిగిలింది ఒక్కటే ఈ దేశంలో విజ్ఞాన శాస్త్రం ఎవరూ చదవకూడదు అని చట్టం తీసుకు రావడమే! ఇంత చేసిన వారు ఇక ముందు అది కూడా చేయరని నమ్మకమేమిటి? మన కేంద్ర ప్రభుత్వంపై మనకు తప్పకుండా నమ్మకముండాలి. కాబట్టి, వారు సులభంగానే ఈ కింది చట్టాలు తేగలరు.

1. దేశంలో ప్రశ్న బతికి వుండకూడదు. 2. దేశంలో వైజ్ఞానిక స్పృహ వుండకూడదు. 3. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పేరెత్తితే ఇకపై కఠిన శిక్షలు. 4. గత జ్ఞాపకాలు ఎవరికీ వుండకూడదు. ఎవరూ గత చరిత్రను తవ్వి తీయకూడదు. 5. ప్రభుత్వం వారి 'మన్ కి బాత్' మాత్రమే విని చెవులు ఊపుతూ వుండాలి. 6. దేశంలో మేం ప్రజాస్వామ్యాన్ని గొప్పగా బతకనిస్తున్నాం అని మన దేశ నాయకులు విదేశాల్లో చెప్పి వస్తుంటారు. వాటిని విని నోరు మెదపకూడదు. గమ్మున కూర్చోవాలి. 7. మైనారిటీలను స్వంత బిడ్డల్లా చూసుకుంటున్నామని అంతర్జాతీయ వేదికల మీద మన నాయకులు ప్రసంగించి వస్తారు. మనమిక్కడ చప్పట్లు చరుస్తుండాలి. 8. బేటీ బచావో బేటీ పడావో నినాదాన్ని ప్రతి ఊర్లో సందు గొందుల్లో గొంతెత్తి నినదించాలి. 9. దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డున మహిళా క్రీడాకారుల మీద దౌర్జన్యం చేశారని తెలిసినా నోరు విప్పకూడదు. 10. అమెరికా పర్యటనలో వైట్ హౌజ్‌లో జరిగిన ప్రెస్ మీట్‌లో భారత దేశంలో జరుగుతున్న హిందూత్వ అఘాయిత్యాల మీద, గుజరాత్ మానవ హననం మీద, జాతి వివక్ష మీద, అసమర్థ పాలన మీద విలేకరులు సంధించిన కేవలం రెండు ప్రశ్నలకు కూడా సమాధానమివ్వకుండా 'ప్రజాస్వామ్యం మా డిఎన్ఎలో వుందని'

మన ప్రధాన నాయకుడు పిట్టకథ చెప్పి వచ్చిన అంశాన్ని ఎక్కడా ప్రస్తావించగూడదు. 11. వాషింగ్టన్ డిసి ప్రధాన వీధుల్లో భారత దేశంలోని కేంద్ర ప్రభుత్వం మీద అక్కడి జనం విమర్శలు గుప్పిస్తుంటే మన ప్రధాన నాయకుడు నోరు మెదపకుండా నవ్వుతూ ఏడుపు మొహం వేసుకొని రాలేదా? 12. భారత దేశంలో ప్రస్తుత హోం మంత్రి ఒక జడ్జిని చంపించిన క్రిమినల్ అని వాషింగ్టన్ వీధుల్లో తమ అధ్యక్షుడు బైడెన్‌కు వినపడేంతగా మైకులు పగిలేట్లు వక్తలు ఉద్రేకంతో ఉపన్యసిస్తుంటే దేశం వెలిగిపోతోందని.. మనమిక్కడ మన్నుదిన్న పాముల్లా పడి వుండాలా? వద్దా? వుండాల్సిందే కదా? 13. మాజీ అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా ఒక ఇంటర్వ్యూలో భారత ప్రధానిని ఉద్దేశించి సంధించిన ప్రశ్నలు వినిపించినా వినపడనట్లే నవ్వుతూ చెయ్యి ఊపుతూ ఆయన గారు అక్కడ తిరగలేదా? అంత పెద్ద స్థాయిలో వున్న వారికి లేని సిగ్గు సామాన్య మానవులం మనకు ఎందుకబ్బా? పట్టించుకోవద్దు కదా? మన ఆరోగ్యం మనం కాపాడుకోవాలి. మన చర్మాన్ని మనమే మందంగా తయారు చేసుకోవాలి? తప్పదు మరి


భారత ప్రధాని పర్యటనపై స్పందిస్తూ ముగ్గురు ప్రతిభావంతులైన ప్రముఖ అమెరికా సెనెటర్లు చెప్పిన విషయాలు చూద్దాం. ఇందులో మొదటి ఇద్దరు మహిళలు. చాలా తీవ్రమైన పదజాలంతో నేటి భారత ప్రభుత్వం పట్ల తమ అసహనాన్ని, ఆగ్రహాన్ని వెలిబుచ్చారు. మానవ హక్కులకు విఘాతం కలిగిస్తూ, జర్నలిస్టులను హింసిస్తూ ప్రజాస్వామ్యాన్ని అభాసుపాలు చేసిన ఘనమైన చరిత్ర ప్రస్తుత భారత ప్రధానిది. కోరిబుష్. మానవ హక్కులకు తీవ్ర విఘాతం కలిగించిన వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ మనం గౌరవించకూడదు. ఒకసియో కోర్ట్ ప్రధాని మోడీ ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను, స్వేచ్ఛాలోచనను ధ్వంసం చేసింది. ప్రతిపక్ష సభ్యుల మీద నేరాలు మోపింది. జైలు పాలు చేసింది. పౌర సంఘాల స్వేచ్ఛను హరించింది. తనను కలిసినప్పుడు అమెరికా అధ్యక్షుడు బైడెన్, తప్పక ఈ సమస్యల్ని భారత ప్రధానికి ఎత్తి చూపాలి! ప్రశ్నించాలి!! బెర్ని సాండర్స్. దేశంలో ఇన్ని ఘోరాలు జరుగుతున్నా, అమెరికా అధ్యక్షుడు ఎందుకంత ఘనంగా భారత ప్రధానిని ఆహ్వానించారు? అందులో వున్న రహస్యమేమిటీ అంటే ఇరు దేశాల మధ్య వున్న లావాదేవీలు ముఖ్య కారణం అంతకు మంచి అక్కడ భారత ప్రధానికి వ్యక్తిగతంగా లభించిన గౌరవమేమీ లేదు.

# రూ.100కే కేన్సర్ నిరోధక టాబ్లెట్ టాటా ఇన్స్టిట్యూట్ వెల్లడి




**ముంబయి :** ముంబయిలోని టాటా ఇన్స్టిట్యూట్‌కు చెందిన ప్రముఖ క్యాన్సర్ పరిశోధన చికిత్సా సంస్థ రెండవసారి క్యాన్సర్ పునరుద్ధరణను నిరోధించే చికిత్సను కనుగొన్నట్లు ప్రకటించింది. వంద రూపాయలకే ఈ టాబ్లెట్ అందుబాటులో ఉంటుందని పరిశోధన బృందంలో భాగమైన టాటా మెమోరియల్ హాస్పిటల్ సీనియర్ క్యాన్సర్ సర్జన్ డాక్టర్ రాజేంద్ర బద్వే వెల్లడించారు. ఆయన మంగళవారం నాడిక్కడ ఎన్డీటివితో మాట్లాడుతూ. దీని వెనుక పరిశోధకులు, వైద్యుల పదేళ్ల కృషి దాగి ఉందన్నారు. ఈ టాబ్లెట్ రోగులలో రెండవసారి క్యాన్సర్ రాకుండా నిరోధించగలదని, రేడియేషన్, కీమోథెరపీ వంటి చికిత్స వల్ల వచ్చే దుష్ప్రభావాలను 50 శాతం దాకా ఇది తగ్గించగలదని, రెండవ సారి కేన్సర్‌ను నివారించడంలో 30శాతం ప్రభావవంతంగా ఉంటుందని ఆయన తెలిపారు.. ప్యాంక్రియాస్, ఊపిరి తిత్తులు, నోటి కేన్సర్‌పై కూడా ప్రభావవంతంగా పని చేస్తాయని అన్నారు. పరిశోధన కోసం ఎలుకలపై దీనిని మొదట ప్రయోగించి చూడగా ఫలితాలు బాగా ఉన్నాయని డాక్టర్ రాజేంద్ర బద్వే తెలిపారు.ఆ ప్రయోగ వివరాలను తెలుపుతూ .ఎలుకలోకి మానవ కేన్సర్ కణాలను ప్రవేశపెడతారు.. ఆ కణాలు వాటిలో కణితిని ఏర్పరుస్తాయి అప్పుడు కీమో థెరప,ఈ రేడియేషన్ థెరపీ వంటివి చేస్తారు. . ఈ కేన్సర్ కణాలు చనిపోయినప్పుడు అవి చిన్న ముక్కలుగా విడిపోయి ( వీటిని క్రోమాటిక్ కణాలని అంటారు) రక్త నాళాల ద్వారా శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపిస్తాయి.. ఆరోగ్యకరమైన కణాలలోకి అవి ప్రవేశించినప్పుడు వాటిని కేన్సర్‌గా మార్చే అవకాశముంది.

# ప్రబీర్ ఆరోగ్యంపై ఎయిమ్స్ వైద్యులతో పరిశీలన



**న్యూఢిల్లీ :** న్యూస్ క్లిక్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థ ఆరోగ్య పరిస్థితి ఎలా వుందో పరీక్షించి, నిర్ధా రించేందుకు డైరెక్టర్ల బోర్డును నియమించాల్సిందిగా ఎయిమ్స్ డైరెక్టర్‌ను సుప్రీం కోర్టు ఆదేశించింది. యుఎపిఎ కింద తీహార్ జైల్లో ఆయన ప్రస్తుతం వున్నారు. 'ఆస్పత్రులు వున్నవి ప్రతి ఒక్కరి కోసం, అంతేకానీ డబ్బు సంచీల కోసం కాదని' ఢిల్లీ పోలీసుల తరపున వాదనలు వినిపిస్తున్న అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వి రాజు అనడంతో జస్టిస్ బి.ఆర్.గవారు, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన బెంచ్ విస్మయానికి గురైంది. అయినా వ్యక్తులకు ప్రత్యేక చికిత్సనం దించలేమని చెప్పారు. ఒక నిందితుని వైద్య చికిత్సలకయ్యే వ్యయం ప్రభుత్వం ఎందుకు భరించాలని ఆయన ప్రశ్నించారు. ''ఆయన మీ ప్రత్యేక అతిథి. కస్టడీలో వున్నారు. ఇలాంటి వాదనలు లేవనెత్తకూడదు. అలాంటపుడు ఆయన్ని వెంటనే విడుదల చేయండి. మంచి ఆస్పత్రుల్లో ఆయన తనకు కావాల్సిన చికిత్స చేయించు కుంటారు.'' అని జస్టిస్ మెహతా, సొలిసిటర్ జనరల్ రాజుతో అన్నారు. పుర్కాయస్థ తరపున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ మాట్లాడుతూ, సొలిసిటర్ జనరల్ ఏ సూత్రాన్ని ప్రస్తావిస్తున్నారో తెలుసుకోవాలనుకుంటున్నానని అన్నారు. 'వారు ఇబ్బందుల్లో వుంటే నేను వ్యక్తిగతంగా సాయమందిస్తా'నని సిబల్ అన్నారు. తీహార్ వైద్య బృందం అందజేసిన నివేదిక పట్ల పుర్కాయస్థ పక్షం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయ డంతో ఈ పరిస్థితి ఎదురైంది.

# రాజ్యసభ ఎన్నికల్లో భారీగా బేరసారాలు



**న్యూఢిల్లీ :** పార్లమెంటులోపల, వెలుపల ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపి చివరికి రాజ్యసభ ఎన్నికలను కూడా ప్రహసనంగా మార్చేసింది. మూడు రాష్ట్రాల్లోని 15 రాజ్యసభ స్థానాలకు మంగళవారం జరిగిన ఎన్నికల్లో బిజెపి ఇతర పార్టీల ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం, బెదిరించి లొంగదీసుకోవడం, సిఆర్‌పిఎఫ్ కాన్వారుతో ఎమ్మెల్యేలను కిడ్నాపు చేయడం వంటి నీతిబాహ్యమైన పద్ధతుల్లో హిమాచల్, యుపిలో కొన్ని సీట్లు అదనంగా తన ఖాతాలో వేసుకుంది.ఉత్తరప్రదేశ్‌లో పది, కర్ణాటకలో నాలుగు, హిమాచల్‌ప్రదేశ్‌లో ఒక స్థానానికి ఎన్నికలు నిర్వహించగా, బిజెపి -10, కాంగ్రెస్-4, సమాజ్‌వాది పార్టీ -2 స్థానాలు గెలుచుకున్నాయి. కర్ణాటకలో బిజెపి పప్పులుడకలేదు. అక్కడ ఇద్దరు ఎమ్మెల్యేలు బిజెపికి ఝలక్ ఇచ్చారు. ఒకరు కాంగ్రెస్ అభ్యర్థి అజరు మాకెన్‌కు మద్దతుగా ఓటు చేయగా, మరొకరు ఓటింగ్‌కు గైర్హాజరయ్యారు. దీంతో ఈ రాష్ట్రంలోని నాలుగు స్థానాలకుగాను మూడింటిని కాంగ్రెస్ గెలుచుకుంది. బిజెపికి ఒక్క స్థానమే దక్కింది. మూడో స్థానాన్ని కాంగ్రెస్ గెలవకుండా చేయాలని బిజెపి, జెడిఎస్ పన్నిన కుయుక్తులు బెడిసికొట్టాయి.

# ట్రంప్‌కు భార్య పేరు కూడా గుర్తులేదు....



అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు ఉన్న వయసు ప్రభావం, జ్ఞాపకశక్తికి సంబంధించిన సమస్యలు రాబోయే అధ్యక్ష ఎన్నికల్లో ఆయనకు ఇబ్బందిగా మారాయి. ఈ విషయంలో ఆయనను పలువురు నేతలు విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే.దీంతో ఆయనపై వయసుకు సంబంధించి వస్తోన్న విమర్శలను మరోసారి తోసిపుచ్చారు. తన ప్రధాన పోటీదారుడైన రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్ సైతం తప్పులు చేస్తున్నారని తెలిపారు. మాజీ అధ్యక్షుడు ట్రంప్ తన భార్యను వేరే పేరుతో పిలిచారంటూ వెలుగులోకి వచ్చిన రిపోర్టును ప్రస్తావించారు. విత్ సేథ్ మేయర్స్ షోలో పాల్గొన్న బైడెన్ ట్రంప్‌పై విమర్శలు చేశారు. 'మీరు అవతలి వ్యక్తి( డొనాల్డ్ ట్రంప్)ని గమనించాలి. ఆయనకు కూడా దాదాపు నా వయసే ఉంటుంది. ఆయన తన భార్య పేరును గుర్తుంచుకోలేరు' అని బైడెన్ ట్రంప్‌పై విమర్శలు గుప్పించారు. ట్రంప్ ఆలోచనలన్నీ కూడా కాలం చెల్లినవని అన్నారు. ట్రంప్ తన భార్యను వేరే పేరుతో పిలిచారా? లేదా తన మాజీ సహాయకుల్లో ఒకరిని అలా పిలిచారా? అనే దానిపై స్పష్టత మాత్రం లేదు. అధ్యక్షుడు బైడెన్ వయసు ప్రభావం వల్ల జ్ఞాపకశక్తిలో అనేక లోపాలను గుర్తించినట్లు ఓ కీలక రిపోర్టు ఇటీవల వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. 81 ఏళ్ల వయసున్న బైడెన్‌కు జ్ఞాపకశక్తి చాలా తగ్గిందని ఆ రిపోర్టు వెల్లడించింది. జీవితంలోని పలు కీలక విషయాలను సైతం ఆయన గుర్తుకు తెచ్చుకోలేకపోయారని పేర్కొంది. తన కుమారుడు బ్యూ బైడెన్ ఎప్పుడు చనిపోయారనే విషయమూ ఆయనకు గుర్తులేదని తెలిపింది. ఆయన యూఎస్‌కు ఉపాధ్యక్షుడిగా పనిచేసిన కాలం కూడా గుర్తులేదని పేర్కొంది. అయితే ఆయనపై వెలువడిన ఈ నివేదికను బైడెన్ తీవ్రంగా ఖండించారు. ఇటీవల విమానం మెట్లు ఎక్కుతూ.. అయన తూలిపడిపోబోయారు. గతంలో ఓ వేదికపై ఎటువైపు నుంచి దిగాలో తెలిక తడబడిపోరారు.

# రాందేవ్ బాబాపై సుప్రీంకోర్టు మండిపాటు



న్యూఢిల్లీ : బడా వ్యాపారవేత్త, యోగా గురు రాందేవ్ బాబాపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రజలను తప్పుదోవ పట్టించే పతాంజలి వ్యాపార ప్రకటనలపై మండిపడింది. కంపెనీ ఉత్పత్తుల ప్రచారం, వాటి సామర్థ్యానికి సంబంధించిన ప్రకటనల విషయంలో కోర్టు ఇది వరకు ఇచ్చిన ఆదేశాలను ఉల్లఘించడంపై రాందేవ్ బాబా, పతాంజలి కంపెనీ సిఇఒ బాలకృష్ణకు నోటీసులు జారీ చేసింది.

ఆధునిక వైద్య విధానాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై గతేడాది నవంబర్‌లో విచారణ జరిపిన న్యాయస్థానం పతంజలిని తీవ్రంగా హెచ్చరించింది. వివిధ రకాల వ్యాధులను నయం చేస్తుందంటూ అసత్య, తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఇవ్వొద్దని ఆదేశాలు ఇచ్చింది. లేదంటే కోర్టు తీవ్రంగా పరిగణించాల్సి ఉంటుందని హెచ్చరించింది.

# బిబిసి గాజా కవరేజిని నిరసిస్తూ లండన్‌లో వేలాదిమంది ప్రదర్శన




**లండన్ :** సాల్ఫోర్డ్‌లోని బిబిసి ప్రధాన కార్యాలయం వెలుపల వేలాదిమంది పాలస్తీనా కార్యకర్తలు ఆదివారం ప్రదర్శన నిర్వహించారు. తక్షణమే కాల్పుల విరమణ జరగాలని కోరుతూ పెద్దయెత్తున సాగుతున్న ఆందోళనలను, గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధానికి సంబంధించిని వాస్తవాలను కవర్ చేయకుండా బిబిస అనుసరిస్తున్న సాచివేత ధోరణిని వారు ఖండించారు. చారిటీ క్రియేటివ్ కైండ్‌నెస్ అనే సంస్థ నిర్వహించిన ఈ నిరసనకు వందలాది మంది చిన్నారులు నేతృత్వం వహించారు. గాజా శిధిలాల్లో వున్నవి ఇవే అంటూ వారు బొమ్మలు, బట్టలు, చెప్పులు కార్యాలయం బయట విడిచిపెట్టారు. 12వేల మందికి పైగా చిన్నారులు మరణించినా సరిగా వార్తలు ఇవ్వడం లేదని, మృతుల సంఖ్య తక్కువ చేసి చెబుతున్నారని బిబిసిపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలస్తీనీయులకు సంఘీభావంగా వారు గాలిపటాలు ఎగురవేశారు. గాజాకు చెందిన పాలస్తీనియన్లు కూడా ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ మారణకాండలో చనిపోయిన తమ కుటుంబ సభ్యుల ఫోటోలను ప్రదర్శించారు.

# జర్మనీలో మత రాజకీయాలకు దెబ్బ

ఇండియాలోనే కాక ప్రపంచమంతా మత వాద పక్షాలు అధికారానికి రావడానికి అనేక ఎత్తుగడలు వేస్తున్నాయి. వాటిల్లో జర్మనీ ఒకటి. ఉత్తర జర్మనీలో హాంబర్గ్ నగర సమావేశ మందిరం (సిటీ హాల్) ముందు జనవరి 28 న తీవ్రవాద మత రాజకీయాలకు వ్యతిరేకంగా భారీ నిరసన ప్రదర్శన జరిగింది. ప్రజాస్వామ్యానికి ప్రత్యామ్నాయం లేదు అని రాసి ఉన్న నినాద పత్రాలతో (ప్లకార్డులతో) నిరసన కారులు ఆందోళన చేశారు. ఆరు వారాలుగా మితవాద తీవ్రవాదానికి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్యానికి మద్దతుగా పదుల లక్షల్లో ప్రజలు నిరసనను వ్యక్తం చేస్తున్నారు. అనేక నగరాలు, పట్టణాలలో ఈ ఆందోళనల, ప్రదర్శనల హోరు రేకెత్తింది. వ్యాపించింది.జర్మనీ మితవాద పార్టీ, ఆల్టర్నేటివ్ ఫర్ డ్యూచ్ ల్యాండ్ (ఎఎఫ్‌డి), ప్రాంతీయ ఎన్నికలలో తక్కువ తేడాతో ఓడిపోయింది. ఈ ఓటమి ఎఎఫ్‌డి కి గట్టి దెబ్బ. విదేశీయుల సామూహిక బహిష్కరణకు సంబంధించిన దాని హేయమైన ప్రణాళికలు ఇటీవల బహిర్గతమయ్యాయి. ఇది దేశవ్యాప్తంగా భారీ నిరసనలకు దారితీసింది. ఎఎఫ్‌డి అమానవీయ చర్యల తర్వాత ఈ ఎన్నికలు దానికి మొదటి పరీక్ష. ఇందులో అది విఫలమైంది. ఆగ్నేయ రాష్ట్రమైన తురింగియాలోని గ్రామీణ జిల్లా సాలే-ఓర్లాలో జనవరి 28 నాటి జిల్లా ఎన్నికలకు ముందు, వలస వ్యతిరేక విధానాలకు పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్న ఎఎఫ్‌డి తన రెండవ స్థానిక ప్రభుత్వ అధికారాన్ని పొందే అవకాశం ఉందని సర్వే సూచించింది. జనవరి 2024 మొదట్లో పరిశోధనాత్మక వార్తా సంస్థ 'కరెక్టివ్' ఒక నివేదికను ప్రచురించింది. అందులో 2023 నవంబర్ సమావేశ నిర్ణయాలను బయటపెట్టింది. ఆ సమావేశంలో ఎఎఫ్‌డి, ఇతర తీవ్ర మితవాద పక్షాల నాయకులు వలసదారు విదేశీయులను, అసమీకృత అనగా జర్మన్ జాతీయులు కాని జర్మన్ పౌరులను మొత్తంగా బహిష్కరించే ప్రణాళికలను చర్చించారు. ఈ నివేదిక ప్రకటన తర్వాత జరిగిన ఈ మొదటి ఎన్నికల ఫలితాలను ప్రజలు గుర్తించారు. కన్జర్వేటివ్ క్రిస్టియన్ డెమొక్రాటిక్ యూనియన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న క్రిస్టియన్ హెర్గోట్, ప్రాంతీయ ఎన్నికలలో ఎఎఫ్‌డి అభ్యర్థి ఉవే థ్రమ్‌ను ఓడించారు. కరెక్టివ్ నివేదిక విడుదల కాకముందు పోటీలో బాగా ముందంజలో ఉన్నప్పటికీ, థ్రమ్ 47.6% ఓట్లను మాత్రమే పొందగలిగారు. హెర్గోట్ 52.4% ఓట్లతో గెలిచాడు. తురింగియా రాష్ట్రం ఎఎఫ్‌డికి బలమైన కోటగా పరిగణించబడుతుంది. అనేక ఇతర తూర్పు రాష్ట్రాలలో ఉన్నట్లుగా, ప్రస్తుతం అక్కడ ఎఎఫ్‌డి 30శాతానికి పైగా ఆమోదం కలిగి ఉందని, జర్మన్ సమాఖ్య పన్నుల ఆదాయం ద్వారా నిధులు పొందుతున్న జర్మన్ ప్రభుత్వ, ప్రజా యాజమాన్య అంతర్జాతీయ ప్రసార సంస్థ డ్యుయిష్ వెల్లే నివేదించింది. ఎఎఫ్‌డి మద్దతు దేశ వ్యాప్తంగా పెరుగుతూ 20% మార్కులకు చేరువలో ఉంది. ఎఎఫ్‌డి రాజకీయ నాయకుల, ఇతర మితవాద తీవ్రవాదుల బహిష్కరణ ప్రణాళికను ఇటీవల కనుగొన్న తర్వాత, వలస వ్యతిరేక ఎఎఫ్‌డికి వ్యతిరేకంగా పౌర సమాజం సమీకరణకు జనవరి 28 జిల్లా ఎన్నికల ఫలితం విస్తృత సంకేతంగా పరిగణించబడిందని 'ది గార్డియన్' పత్రిక నివేదించింది. సాలె-ఓర్లా జిల్లాలో దాదాపు 66 వేల ఓటర్లు ఉన్నారు. జర్మన్ దేశ గణాంకాల సంస్థ లెక్కల ప్రకారం ఈ జిల్లా దేశంలోని అత్యంత పేద జిల్లాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. గత వేసవిలో ఎఎఫ్‌డి అభ్యర్థి రాబర్ట్ సెసెల్మాన్ తురింగియాలోని సోన్నెబర్గ్‌లో పార్టీ మొదటి కౌంటీ అడ్మినిస్ట్రేటర్ పదవిని గెలుచుకున్నారు. ఈ గెలుపు ఎఎఫ్‌డికి ఒక ముఖ్యమైన ప్రతీకాత్మక మైలురాయి. అతి ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడే తురింగియా రాష్ట్ర ఎఎఫ్‌డి నాయకుడు బ్జోర్న్ హాక్, సెప్టెంబరులో జరగబోయే రాష్ట్రవ్యాప్త ఎన్నికలను సమాఖ్య ప్రభుత్వంలోకి ప్రవేశించడానికి సంభావ్య దూకుడు బల్లగా పార్టీ చూస్తుందని పేర్కొన్నారు. జూన్‌లో సోన్నెబెర్గ్‌లో విజయం సాధించిన తర్వాత తమ మద్దతుదారులతో, ఇది ప్రారంభం మాత్రమేనని హాక్ అన్నారు. సోన్నెబెర్గ్‌లో పార్టీ విజయం 2025 లో సమాఖ్య ప్రభుత్వంలోకి తమ ప్రవేశానికి మార్గం సుగమం చేయగలదని ఎఎఫ్‌డి నాయకురాలు అలిస్ వీడెల్ గత వారం అన్నారు. ప్రస్తుతం సెంట్రల్- లెఫ్ట్ రాజకీయాల సోషల్ డెమొక్రాటిక్ పార్టీ నాయకుడు ఓలఫ్ స్కోల్జ్ జర్మన్ ఛాన్సలర్. ఇప్పుడు ఎఎఫ్‌డి జర్మనీలోని మొత్తం 16 రాష్ట్రాలలో అధికారం నుండి మినహాయించబడింది. ఎందుకంటే ఇతర పార్టీలు దానితో ఎలాంటి కూటమిని ఏర్పాటు చేయడాన్ని తోసిపుచ్చాయి. దీనికి కారణం దాని వివాదాస్పద వలస వ్యతిరేక, జర్మన్ జాతి సమీకరణ ప్రణాళిక.ఎఎఫ్‌డి మన మతోన్మాద కార్పొరేట్ ఫాసిస్టు బిజెపి లాంటిది. ఇండియాలో ముస్లింలకు భారత పౌరసత్వాన్ని రద్దు చేసి, పౌరసత్వ, ఓటు, మానవ హక్కులను లేకుండా చేయడానికి బిజెపి ప్రభుత్వం జాతీయ పౌరసత్వ జాబితాపట్టిక, జాతీయ జనాభా నమోదు లాంటి చట్టాలను చేసింది. ఇండియాకు వలస వచ్చిన వైదిక విదేశీయులకు మతాధారంగా భారత పౌరసత్వం కట్టబెట్టే పౌరసత్వ సవరణ చట్టం చేసింది. అస్సాం, అనేక ఉత్తర భారత రాష్ట్రాలలో ఈ చట్టాలకు వ్యతిరేకంగా, తీవ్ర నిరసన ఉద్యమాలు జరిగాయి. వాటిలో ఢిల్లీలో జరిగిన షాహీన్‌బాగ్ ఉద్యమం ప్రత్యేకమైంది. అందులో ముస్లిం మహిళలు మాత్రమే పాల్గొన్నారు. భారత రాజ్యాంగం పట్ల విశ్వాసాన్ని ప్రకటిస్తూ, జాతీయ గీతాలను భక్తి శ్రద్ధలతో ఆలాపిస్తూ అలుపెరుగని శాంతియుత ఉద్యమం నడిపారు. కోవిడ్ సాకుతో బిజెపి కేంద్ర ప్రభుత్వం బలవంతంగా నిరసన శిబిరాన్ని ఎత్తివేసింది. 2024 సాధారణ ఎన్నికల ముందు బిజెపి అనేక భావజాల మతపర ఎత్తుగడల పనులు చేసింది. చేస్తోంది. ఈ ఎన్నికల్లో రాబోయే పార్లమెంటు సీట్ల సంఖ్య లో మోడీ గారడీ నినాదాలు ఇస్తున్నారు. బిజెపి అనుకూల కార్పొరేట్ మాధ్యమాల అంచనాలు మోడీని మేఘాలపై కూర్చోబెడుతున్నాయి. జర్మనీలో మధ్యేమార్గ పార్టీలతో సహా సోషల్ డెమొక్రాటిక్ పార్టీలు ఎఎఫ్‌డిని దూరం పెట్టాయి.

# ఈ ఫుడ్స్ రొమాంటిక్ మూడ్‌ను తెప్పిస్తాయి....!



ఆరోగ్యంగా ఉండడానికి సరైన ఆహారం తీసుకోవాల్సి ఉంటుంది. కొన్ని వ్యాధులు నయం కావడానికి మెడిసిన్ తో పని లేకుండా నాణ్యమైన ఆహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉంటారు. నేటి కాలంలో చాలా మంది ఏదో ఒక ఒత్తిడితో కలిగి ఉంటున్నారు. దీంతో జీవిత భాగస్వామితో సరైన సమయం వెచ్చించలేకపోతున్నారు. ముఖ్యంగా రాత్రిళ్లు పార్ట్ నర్ తో సంతోషంగా ఉండడానికి మనసు ప్రశాంతంగా ఉండాలి. ఈ ప్రశాంతత రావడానికి కూడా కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయని అంటున్నారు కొందరు వైద్య నిపుణులు. వీటిని రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల రొమాంటిక్ మూడ్ లోకి వెళ్తారని అంటున్నారు. శరీరం యాక్టివ్ గా ఉండాలంటే మాంసాహారం ఎక్కువగా తీసుకోవాలని భావిస్తారు. ఇందులో ప్రోటీన్లు ఎక్కువగా ఉండడం వల్ల వీటిని తింటే రొమాంటిక్ మూడ్ లోకి వెళ్తామని కొందరు అనుకుంటారు. కానీ మాంసాహారం కంటే కూరగాయలతో చేసే భోజనం ఎక్కువ ఫలితాలను ఇస్తుంది. కూరగాయలు ఎక్కువగా తినడం వల్ల టెస్టో స్టిరాన్ హార్మోన్ ఉత్పత్తి అవుతుంది. ఇది మంచి మూడ్ లోకి తీసుకెళ్లెలా సహకరిస్తుంది. చిన్న పిల్లలకు చాక్లెట్ తినడం అంటే చాలా ఇష్టం. కానీ పెద్ద వారు కూడా డార్క్ చాక్లెట్ తినడం వల్ల రొమాంటిక్ మూడ్ లోకి వెళ్తారు. అవిసెగింజలను పలు పదార్థాల్లో ఉపయోగిస్తారు. వీటిపై అవగాహన లేకపోవడంతో దీని గురించి పట్టించుకోరు. కానీ రెగ్యులర్ గా వీటిని తీసుకోవడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. పండ్లు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. వీటిలో బెర్రీ, స్ట్రాబెర్రీ పండ్లు మరింత శక్తి ఇస్తాయి. ముఖ్యంగా బెడ్ రూంల్లో ఎంజాయ్ చేయాలనుకునేవారికి ఇవి ఎంతో సహకరిస్తాయి. సాధ్యమైనంత ఎక్కువగా వీటిని తీసుకోవడం వల్ల మేలే జరుగుతుంది.

# మీరు రోజూ ఇడ్లీ తింటారా....?




ఇడ్లి అంటే మనలో చాలామందికి ఇష్టం. చాలామంది దైనందిన జీవితం ఇడ్లీతోనే ప్రారంభమవుతుంది. వేడి వేడి ఇడ్లీ, అందులో చట్నీ, పొగలు కక్కే సాంబార్.. ఈ కాంబినేషన్ ఇష్టపడని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు.. ఇక మనదేశంలో ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలలో రకరకాల ఇడ్లీలు తయారు చేస్తుంటారు. తమిళనాడులో కుడుం ఇడ్లీ, కర్ణాటకలో తట్ట ఇడ్లీ, కేరళలో కొబ్బరి నూనె అద్ది తయారుచేసిన ఇడ్లీ, తెలుగు రాష్ట్రాల్లో మినప, తృణ ధాన్యాల ఇడ్లీలు ఫేమస్.. అయితే ఈ ఇడ్లీ వల్ల జీవ వైవిధ్యం దెబ్బతింటుందట? అదేంటి ఆవిరి మీద ఉడికే ఇడ్లీ వల్ల ఇంతటి ప్రమాదం ఉంటుందా? అంటే దీనికి అవును అనే సమాధానం చెబుతున్నారు కొంతమంది నిపుణులు. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు తినే 151 వంటకాలపై కొంతమంది పరిశోధకులు పరిశీలన జరిపారు. అయితే ఈ పరిశోధనలో కొన్ని భారతీయ వంటకాల వల్ల జీవ వైవిధ్యానికి ఎక్కువ ముప్పు వాటిలినట్టు తేలిందట. భారతీయులు ఎక్కువగా తినే ఇడ్లీ, వడ, చనా మసాలా, రాజ్మా, చపాతి సహా పలు పదార్థాలపై సంస్థ అధ్యయనం చేసింది. ఇవి జీవ వైవిధ్యానికి ముప్పు కలిగిస్తాయని వాటి పరిశీలనలో తేలింది.

# ఉల్లి ఆకులతో క్యాన్సర్‌కు చెక్......!



ఈ రోజుల్లో మనం ఆరోగ్యం పట్ల ఎంత జాగ్రత్త తీసుకుంటున్నా, అనారోగ్య సమస్యలు మనల్ని చుట్టుముడుతున్నాయి. ముఖ్యంగా మలబద్ధకం, విపరీతంగా బరువు పెరగడం,క్యాన్సర్, గ్యాస్ట్రిక్ లాంటి సమస్యలు చాలా మందిని వేదిస్తున్నాయి.అందువలన ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి అంటున్నారు వైద్యులు. ముఖ్యంగా,మన తీసుకునే ఆహారంలో మార్పులు చేయడం వలన ఇలాంటి సమస్యల నుంచి ఈజీగా బయటపడవచ్చునంట. అయితే మన కూర వండుకునే టప్పుడు, అందులో ఉల్లిగడ్డ వేసుకోవడం అనేది చాలా కామన్. కొంత మంది వట్టి ఉల్లిపాయతో కూడా కర్రీ చేసుకుని తింటుంటారు. అయితే ఉల్లిపాయ కాకుండా, ఉల్లి ఆకులతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. ప్రతీ రోజు మనం మన ఆహారంలో ఉల్లి ఆకులును చేర్చుకోవడం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చునంట. అవి ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. ఉల్లి ఆకులలో ఫైబర్, విటమిన్స్, ఖనిజాలు, మెగ్నీషియం, పొటాషియం, సల్ఫర్ వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో పోషకాహార లోపాన్ని భర్తీ చేయడానికి సహాయపడుతుంది. అయితే జీర్ణ వ్యవస్థకు సంబంధించిన సమస్యలతో బాధపడుతున్న వారు ముఖ్యంగా పేగు క్యాన్సర్, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ లాంటి సమస్యలతో సతమతం అవుతున్నవారు.డైలీ తమ ఆహారంలో ఉల్లి ఆకులను ఉపయోగించాలంట. పచ్చి ఆకులలో ఫోలేట్ ఉంటుందంట. ఇది క్యాన్సర్, అధిక రక్తపోటు, స్ట్రోక్, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది అంటున్నారు వైద్యులు.

# జ్వరం వచ్చినప్పుడు వీటిని తినొద్దు...?




జ్వరం వచ్చినప్పుడు మనం తీసుకునే ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. కొన్ని ఆహారాలు తీసుకుంటే ప్రాణానికే ప్రమాదం. ఆ ఆహారాలు గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. జ్వరం వచ్చినప్పుడు టీ,కాఫీ ఎక్కువగా తీసుకోకూడదు.వీటిలో ఉండే కెఫిన్ నిద్రకు ఆటంకాన్ని కలిగిస్తుంది. దీంతో మనం తగిన విశ్రాంతి తీసుకోలేకపోతాము. అలాగే ఆల్కాహోల్ ను కూడా తీసుకోకూడదు.ఆల్కహాల్ ను తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి తగ్గుతుంది. అలాగే నూనెలో వేయించిన ఆహారాలను, ప్రాసెస్ట్ ఆహారాలను, మసాలా ఎక్కువగా ఉండే ఆహారాలను కూడా తీసుకోకూడదు. దీనిలో ఉండే కొవ్వులు జీర్ణక్రియను కష్టతరం చేస్తాయి. వీటికి బదులుగా జ్వరం వచ్చినప్పుడు పండ్లు, కూరగాయలు, లీన్ ప్రోటీన్ ఉంటే ఆహారాలను తీసుకోవాలి. శరీరం ఎల్లప్పుడూ హైడ్రేటెడ్ గా ఉండేలా చూసుకోవాలి. నీటిని ఎక్కువగా తాగాలి.అలాగే నిమ్మజాతికి చెందిన పండ్లను కూడా ఎక్కువగా తీసుకోకూడదు. ఇవి జ్వరం వచ్చినప్పుడు ఉండే గొంతునొప్పి, వికారం వంటి లక్షణాలను మరింత ఎక్కువ చేస్తాయి. అలాగే జ్వరం వచ్చినప్పుడు తృణ ధాన్యాలు, బీన్స్ తో పాటు అధిక ఫైబర్ ఉండే ఆహారాలకు కూడా దూరంగా ఉండాలి. ఇవి జీర్ణం అవ్వడానికి సమయాన్ని ఎక్కువగా తీసుకుంటాయి. దీంతో కడుపులో అసౌకర్యం వచ్చే అవకాశం ఉంటుంది. జ్వరం వచ్చినప్పుడు పాలు, పెరుగు వంటి పాల ఉత్పత్తులను తీసుకోకూడదు. కొందరిలో ఇవి శ్లేష్మాన్ని పెంచుతాయి. జ్వరం వచ్చినప్పుడు వీటిని తీసుకోవడం వల్ల దగ్గు, కఫం వంటి ఇతర సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అలాగే తీపి పదార్థాలను, శీతల పానీయాలను కూడా తీసుకోకూడదు. ఇవి శరీరంలో రోగనిరోధక శక్తిని తగ్గిస్తాయి. శరీరంలో ఇన్ఫెక్షన్ తో పోరాడే కణాలను అడ్డుకుంటాయి. శరీరంలో ఇన్ ఫ్లామేషన్ ను మరింతగా పెంచుతాయి. ఇవే కాకుండా మాంసం వంటి వాటిని కూడా తీసుకోకూడదు. జ్వరం వచ్చినప్పుడు వీటిని తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. ఇలా జ్వరం వచ్చినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటే నీరసం, జ్వరం నుండి త్వరగా కోలుకోవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీంతో కడుపులో అసౌకర్యం వచ్చే అవకాశం ఉంటుంది.జ్వరం వచ్చినప్పుడు పాలు, పెరుగు వంటి పాల ఉత్పత్తులను తీసుకోకూడదు.

# కొత్తిమీర తింటున్నారా...?



కొత్తిమీర ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిలోని విటమిన్ ఎ కళ్లకు చాలా మేలు చేస్తుంది. ఇందులోని సి విటమిన్ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ప్రతిరోజు కాస్త కొత్తిమీర తినడం వల్ల మధుమేహం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని తగ్గిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కొత్తిమీరలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతాయి.అజీర్ణం, వికారం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షించడంలో సహాయపడుతాయి. ఇది ముడతలు, వృద్ధాప్య ఛాయలను నివారించడంలో సహాయపడుతుంది. అంతేకాదు చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. మధుమేహం ఉన్నవారికి మంచిది కొత్తిమీర.కొత్తిమీర లో ఉండే విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. కొత్తిమీర లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతాయి. ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి, రక్తపోటును నియంత్రించడానికి సహాయపడుతుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో కూడా సహాయపడుతాయి. అంతేకాదు జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. జుట్టు రాలడాన్ని, జుట్టును బలంగా, ఆరోగ్యంగా ఉంచడానికి సహాయపడుతుంది. మరి ఇంకెందుకు ఆలస్యం.. చూశారుగా కొత్తిమీర వల్ల ఎన్ని లాభాలు ఉన్నాయో.. రోజు మీ డైట్ లో ఈ కొత్తిమీరను ఉపయోగించండి. ఆరోగ్యాన్ని కాపాడడంలో ఇది సహాయం చేస్తుంది కాబట్టి.. క్రమం తప్పకుండా వాడండి.

# నిద్రలో గురక వస్తుందా..!



ప్రస్తుతం చాలా మందిని వేధిస్తున్న అతి పెద్ద సమస్య గురక. చాలా మంది నిద్రలో తమకు తెలియకుండానే, గురక పెడుతుంటారు. అయితే దీంతో పక్క వారు చాలా ఇబ్బంది పడుతారు.అయితే నిద్రిస్తున్న సమయంలో గాలి ముక్కుల నుంచి ఊపిరితిత్తుల్లోకి వెళ్లే మార్గంలో అడ్డంకులు ఏర్పడుతాయంట.దీంతో ఆ సమయంలో నోటి నంచి శ్వాస తీసుకుంటారంట. అయితే ఈ గురక సమస్య నుంచి బయటపడాలంటే కొన్ని టిప్స్ పాటించాలంటున్నారు వైద్య నిపుణులు. అవి ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. రాత్రి నిద్రించడానికి ముదు మరిగే నీటిలో నాలుగు నుంచి ఐదు చుక్కల యూకలిప్టస్ ఆయిల్ వేసి ఆవిరి పట్టాలంట. దీని వలన గురక కంట్రోల్ అయ్యే అవకాశం ఉందని అంటున్నారు నిపుణులు. అర టీ స్పూన్ తేనె, అర టీ స్పూన్ ఆలివ్ ఆయిల్ కలిపి నిద్రపోయే ముందు తాగితే గురక రాదంట. ఒక గ్లాసు నీటిలో ఒకటి లేదా రెండు పిప్పర్‌మెంట్ ఆయిల్ చుక్కలు వేసి రాత్రి నిద్రపోయే ముందు నోటిలో పోసుకుని బాగా పుక్కిలించాలి. దీని వల్ల మంచి ఫలితం ఉంటుంది. అలాగే పిప్పరమెంట్ ఆయిల్ చేతి వేళ్లకు రాసుకొని వాసన చూస్తే గురక తగ్గుతుంది అంటున్నారు వైద్యులు. నిద్రపోయే ముందు మద్యం సేవించడం, ధూమపానం చేయడం, నిద్రమాత్రలు, ఇతర మందులు అస్సలే తీసుకోకూడదంట. ఈ తప్పుడు అలవాట్ల వల్ల మీ శరీరం అనేక ఇన్ఫెక్షన్లు, వ్యాధులకు గురవుతుందంటున్నారు వైద్యులు. ముఖ్యంగా శరీరానికి తగినంత నిద్ర అవసరం. శరీరానికి సరిపడా నిద్ర ఇవ్వకపోయినా, ఎక్కువ నిద్రపోయినా, సోమరితనం చేసినా నిద్రలో గురక వస్తుందంట. అదువలన శరీరానికి సరిపడ నిద్ర పోవాలంట.

# బాదంను ఇలా తింటే డేంజర్....



ఆరోగ్యంగా ఉండడానికి కొన్ని ప్రత్యేక ఆహార పదార్థాలు తీసుకోవాల్సి ఉంటుంది. కేవలం భోజనం మాత్రమే శరీరానికి శక్తిని ఇవ్వదు. డ్రాఫ్రూట్స్ లాంటి వాటిల్లోపోషకాలు అదనంగా ఉంటాయి.అందువల్ల వీటిని క్రమ పద్ధతిలో తీసుకోవడం వల్ల అదనపు శక్తి లభించి ఆరోగ్యంగా ఉంటారు. డ్రై ఫ్రూట్స్ లో బాదం నెంబర్ వన్ గా నిలుస్తాయి. వీటిలో విటమిన్లు, ఖనిజాలు అధికంగా ఉంటాయి. అందువల్ల వీటిని ఏదో రకంగా తీసుకోవాలని కొందరు ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే కొందరు బాదంను పొట్టుతో కలిపి తినాలని అంటున్నారు. కానీ మరికొందరు మాత్రం పై దానిని తీసేసి తినాలంటున్నారు. ఈనేపథ్యంలో బాదంను పొట్టుతో తినడం వల్ల ఏం జరుగుతుంది? 100 గ్రాముల బాదం గింజల్లో 10.8 గ్రాముల ఫైబర్, 5.11 గ్రాముల కొవ్వు తో పాటు రాగి, మెగ్నీషియం, భాస్వరం వంటి ఖనిజాలు ఉంటాయి. అలాగే ప్రోటీన్లు, ఐరన్, కాల్షియం పుష్కలంగా ఉంటాయి.

# గేమ్‌ఛేంజర్ విడుదలలో మరింత ఆలస్యం




ట్రిపుల్ ఆర్ సినిమాతో ఇంటర్నేషనల్ వైడ్‌గా క్రేజ్ తెచ్చుకున్న హీరో రామ్ చరణ్ తన తరువాతి సినిమాని సెన్సేషనల్ డైరక్టర్ శంకర్ గేమ్ ఛేంజర్‌తో వస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమలో రామ్ చరణ్ డ్యూయల్ రోల్ నటిస్తున్నారు. చాలా కాలంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా ఒకనొక టైంలో 2024 సంక్రాంతికి రిలీజ్ చేస్తారని ఫ్యాన్స్ ఎంతగానో ఎదురుచూశారు. అంతేకాదు ఈ సినిమా గురించి అప్డేట్స్ ఇవ్వకుంటే..ఆత్మహత్య చేసుకుంటా అంటూ బెదిరింపు లేఖలు కూడా దర్శనం ఇచ్చాయి. అయితే డైరక్టర్ శంకర్‌కు ఉన్న డిమాండ్స్ మేరకు షూటింగ్ ఇబ్బందులు, ఇంకా కొన్నిటెక్నీకల్ కారణాల వల్ల సంక్రాంతికి రిలీజ్ కాకపోడంతో పాటు ఎలాంటి అప్డేట్ కూడా ఇవ్వలేదు. దీంతో గేమ్ ఛేంజర్ రిలీజ్ ఎప్పుడనే
విషయాన్ని మూవి టీమ్ సస్పెన్స్‌లో ఉంచుతూ.. షూటింగ్ మీద పోకస్ చేస్తున్నారు. ఇప్పటికే దాదాపు 80 శాతం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా డిసెంబర్ 25న క్రిస్మస్ సందర్భంగా రాబోతున్నట్లు టాక్ వినిపిస్తోంది. త్వరలో మేకర్స్ అఫిసియల్ డేట్ అనౌన్స్ చేసే అవకాశం ఉంది. అయితే,అక్టోబర్‌లో దసరా కనుకగా రిలీజ్ చేస్తారని చరణ్ ఫ్యాన్స్ అశపడ్డారు. కానీ, ఇప్పుడు అది కూడా కష్టంగా మారిందని తెలుస్తుంది. ఎందుకంటే దసరాకి ఎన్టీఆర్ నటిస్తున్న దేవర సినిమా వస్తుండటంతో గేమ్ చేంజర్ మూవీని క్రిస్మస్ కానుకగా రిలీజ్ చేయాలనీ డిసైడ్ అయినట్లు సమాచారం.

డైరెక్టర్ శంకర్..కమల్ హాసన్ ఇండియాన్ 2 కూడా తెరకెక్కిస్తుండటంతో..గేమ్ చేంజర్ లేట్ కు అసలైన కారణం అని తెలుస్తోంది.
ఏదేమైనప్పటికీ వరల్డ్ వైడ్ గా ఫేమస్ అయిన చరణ్..తనదైన కోణంలో సినిమాలు తీసే శంకర్ కలిసొచ్చే ఈ సినిమా ఇండస్టీ ఆల్ టైం హిట్ గా చూడాలనేది ఫ్యాన్స్ కోరిక. ఈ సినిమాను స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మిస్తుండగా..బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ మూవీలో అంజలి, శ్రీకాంత్, సునీల్, నవీన్ చంద్ర తదితరులు నటిస్తున్నారు.యస్ యస్ థమన్ సంగీతం అందిస్తున్నారు.



## ఖడ్గమృగం తెచ్చి...నన్ను సొంతం చేసుకోండి

### నటి అనుపమ పరమేవ్వరన్ ఆఫర్

మలయాళ ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ బంపరాఫర్ ఇచ్చింది. తనకు ఒక ఖడ్గమృగాన్ని తెచ్చి బహుమతిగా ఇస్తే మీ సొంతం అయిపోతానని చెప్పేసింది. ఇప్పుడు ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఎందుకంటే అనుపమ లాంటి అమ్మాయి ఆఫర్ ఇస్తే ఎవరు కాదంటారు చెప్పండి. కచ్చితంగా ఆ గిఫ్ట్ కొనిచ్చేస్తారుగా. ఇంతకీ అనుపమ ఏం చెప్పింది? అసలేం జరిగింది? మలయాళ 'ప్రేమమ్'తో హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించిన అనుపమ.. 'అఆ' మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత 'శతమానం భవతి', 'హలో గురు ప్రేమ కోసమే', 'కార్తికేయ 2' తదితర చిత్రాలు చేసింది. రీసెంట్‌గా రవితేజ 'ఈగల్'లో కీలక పాత్రలో కనిపించింది. ఈమె సూపర్ హాట్‌గా నటించిన 'టిల్లూ స్క్వేర్' త్వరలో థియేటర్లలోకి రానుంది

. సినిమాల సంగతి పక్కనబెడితే సోషల్ మీడియాలోనూ చురుగ్గా ఉంటే అనుపమ.. అభిమానులతో టచ్‌లో ఉంటుంది. తాజాగా ఓ ఖడ్గమృగం పిల్లకి సంబంధించిన ఓ వీడియోని పోస్ట్ చేసి, దీన్ని ఎవరైనా తనకు బహుమతిగా ఇస్తే తను వాళ్ల సొంతమైపోతానని చెప్పింది. అంటే డేటింగ్ లేదా పెళ్లి చేసుకుంటానని ఫన్నీగా చెప్పింది. ఇప్పుడీ క్యాప్షన్‌పై ఫన్నీ కామెంట్స్ వస్తున్నాయి.




## మార్చి 1న వస్తోన్న చారి 111

'వెన్నెల' కిశోర్ హీరోగా నటించిన చిత్రం 'చారి 111'. సంయుక్తా విశ్వనాథన్ కథానాయికగా, మురళీ శర్మ ప్రధాన పాత్రల్లో నటించారు. టీజీ కీర్తికుమార్ దర్శకత్వంలో అదితీ సోనీ నిర్మించిన ఈ చిత్రం మార్చి 1న విడుదలవుతోంది. అదితీ సోనీ మాట్లాడుతూ? నిర్మాతగా 'చారి 111' నా తొలి సినిమా. వైవిధ్యమైన కథతో తీసిన మంచి వినోదాత్మక చిత్రమిది. వెన్నెల కిశోర్ కామెడీని ప్రతి ఒక్కరు ఎంజాయ్ చేస్తారు' అన్నారు.
మళ్ళీ మొదలైంది' సినిమా తర్వాత నేను చేసిన ద్వితీయ చిత్రం 'చారి 111'. ఇదొక స్పై యాక్షన్ కామెడీ జానర్ ఫిల్మ్ అన్నారు టీజీ కీర్తికుమార్. ఈ సినిమాలో ఒక్కటే పాట ఉంది. ఈ పాటని అద్భుతంగా రాయడానికి మూడు నెలల సమయం తీసుకున్నానని
అన్నారు రామజోగయ్య శాస్త్రి. తెలుగులో నాకు తొలి చాన్స్ ఇచ్చిన యూనిట్‌కి థ్యాంక్స్ అన్నారు సంయుక్తా విశ్వనాథన్. ఈ సినిమాకు మ్యూజిక్ అందించడం హ్యాపీగా ఉందని అన్నారు సైమన్ కె. కింగ్.

# పుష్ప-2 కోసం భారీగా ఖర్చు

ప్రస్తుతం ఇండియాలో మోస్ట్ అవైటెడ్ మూవీ ఏదైనా ఉందా? అంటే అది పుష్ప-2 అనే చెప్పాలి. లెక్కల మాస్టార్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్‌లో 2022 డిసెంబర్‌లో వచ్చిన పుష్ప సినిమా పాన్ ఇండియా రేంజ్‌లో బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. తగ్గేదేలే.. అంటూ బన్నీ చెప్పిన డైలాగ్ దేశవ్యాప్తంగా సినీ అభిమానులకు తెగ నచ్చేసింది. ఈ సినిమా సెకండ్ పార్ట్ ఎప్పుడెప్పుడు వస్తుందా అని సినీ అభిమానులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ మూవీలో ఇంటర్వెల్ సీన్ గంగమ్మ జాతర బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఇంటర్వెల్ సీన్ కోసమే మేకర్స్ రూ.50 కోట్లు ఖర్చుపెట్టినట్లు టాక్ వినిపిస్తోంది. గంగమ్మ జాతర సీక్వెన్స్ దాదాపు 25 నిమిషాలు ఉండనున్నట్లు తెలుస్తోంది. దీంతో మూవీ ఎంత గ్రాండ్‌గా ఉంటుందోనని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. చిత్తూరు, తిరుపతిలోని ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో ఈ సినిమా కథ సాగనుండగా.. తిరుపతిలోని స్థానిక గంగమ్మ జాతరలోని సంప్రదాయాన్ని సుక్కు ఈ సినిమాలో చూపించనున్నాడు.



----------

## పోచర్ వెబ్‌సిరిస్ చూసి మహేశ్ బాబు ఎమోషనల్

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియా భట్ నిర్మాతగా మారి తెరకెక్కించిన తాజా వెబ్ సిరీస్ 'పోచర్'. ఈ సిరీస్‌ను ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోతో కలిసి అలియా భట్ నిర్మించింది. ప్రస్తుతం ఈ వెబ్ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వెబ్ సిరీస్ చూసిన సూపర్ స్టార్ మహేష్ బాబు 'పోచర్'పై ప్రశంసల వర్షం కురిపించాడు. ఎవరైనా ఏనుగులను అలా ఎలా చంపగలరు. వారికి మానవత్వం లేదా? అలా చేస్తున్నప్పుడు వారి చేతులు వణకడం లేదా? ఈ క్రైమ్-థ్రిల్లర్ చూస్తున్నప్పుడు నా మైండ్ లో ఇవే ప్రశ్నలు తిరుగుతూ ఉన్నాయి. ఈ జెంటిల్ జెయింట్స్ ని కాపాడుకునేందుకు సమాజంలో ప్రతి ఒక్కరు పోరాడాలి అంటూ మహేష్ రాసుకొచ్చాడు. కాగా ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మలయాళ నటులు నిమిషా సజయన్, రోషన్ మథ్యూ, దివ్యేంద్ర భట్టాచార్య తదితరులు ప్రధాన పాత్రల్లో నటించిన ఈ వెబ్ సిరీస్‌కు ఎమ్మీ అవార్డు విన్నర్ రిచీ మెహతా దర్శకత్వం వహించాడు. అమెజాన్ ప్రైమ్ లో హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రస్తుతం అందుబాటులో ఉంది. ఈ సిరీస్ కథ

విషయానికి వస్తే.. ఏనుగు దంతాల స్మగ్లింగ్‌తో పాటు, అడవుల్లో వన్య ప్రాణులపై దాడుల చేసే వారిపై ఈ సిరీస్ వచ్చింది. ఇక వారిని పట్టుకునేందుకు ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ అధికారులు, ఔఉక్ష కార్మికులు, లోకల్ పోలీసులు ఎం చేశారు అనేది ఈ సిరీస్ కథ.


# ఆన్‌లైన్ చెల్లింపులపైనా ఐటీ శాఖ నిఘా.....!




ఇటీవల కాలంలో నగదు రహిత లావాదేవీలు బాగా పెరిగాయి. యూపీఐ పేమెంట్లు, క్యూఆర్ కోడ్ సాయంతో నగదు బదిలీ పూర్తయిపోతోంది. ఈ క్రమంలో చాలా మంది తాము చేసే లావాదేవీలపై నిఘా లేదని భావిస్తారు. తమపై ఆదాయ పన్ను నిఘా ఉండదని అనుకుంటున్నారు. అయితే వాస్తవం కాదని నిపుణులు చెబుతున్నారు. మీరు ఏ విధమైన లావాదేవీలు జరుపుతున్నారో ఆదాయ పన్ను నిఘా ఉంటుందని వివరిస్తున్నారు. ఇటీవల కాలంలో నగదు రహిత లావాదేవీలు బాగా పెరిగాయి. యూపీఐ పేమెంట్లు, క్యూఆర్ కోడ్ సాయంతో నగదు బదిలీ పూర్తయిపోతోంది. ఈ క్రమంలో చాలా మంది తాము చేసే లావాదేవీలపై నిఘా లేదని భావిస్తారు. తమపై ఆదాయ పన్ను నిఘా ఉండదని అనుకుంటున్నారు. అయితే వాస్తవం కాదని నిపుణులు చెబుతున్నారు. మీరు ఏ విధమైన లావాదేవీలు జరుపుతున్నారో ఆదాయ పన్ను నిఘా ఉంటుందని వివరిస్తున్నారు. కార్డు లావాదేవీలు, యూపీఐ లావాదేవీలు, నగదు డిపాజిట్లు, నిర్ణీత పరిమితికి మించిన విత్ డ్రా లు ఇలా ప్రతి దానిపై కేంద్ర ఆదాయపు పన్నుల శాఖ ఓ కన్నేసే ఉంచుతుంది. అధునాతన డేటా అనలటిక్స్.. అధునాతన డేటా అనలటిక్స్ సాధనాలను ఐటీ శాఖ ఉపయోగిస్తుంది. దీని సాయంతో మీరు డిక్లేర్ చేసిన ఆదాయం, ఖర్చుల మధ్య అసమానతలను గుర్తిస్తుంది. అలాగే వ్యక్తుల సమగ్ర ఆర్థిక ప్రొఫైల్‌ను రూపొందించడానికి బ్యాంక్ స్టేట్‌మెంట్‌లు, ఆస్తి రికార్డులు, పెట్టుబడి వివరాలు, ప్రయాణ రికార్డుల వంటి విభిన్న వనరుల నుంచి సమాచారాన్ని ఈ సాంకేతికత క్రాస్-చెక్ చేయగలగుతుంది. అంతే కాకుండా ఆదాయ వనరులను ధ్రువీకరించడానికి, సాధ్యమయ్యే వ్యత్యాసాలను గుర్తించడానికి యజమానులు, ట్రావెల్ ఏజెన్సీలు, స్టాక్ ఎక్స్ఛేంజీల వంటి బాహ్య వనరుల నుంచి కూడా ఇది సమాచారాన్ని సేకరించే అవకాశం ఉంటుంది. ఏంటి ఇదంతా నిజమా అనే సందేహం మీకు కలుగవచ్చు. కానీ పన్ను ఎగవేతకు సంబంధించిన అనుమానిత కేసుల్లో ఈ స్థాయి పరిశీలన తప్పనిసరిగా జరుగుతుంది. స్క్రూటినీ అసెస్‌మెంట్‌లను ప్రారంభించడం, నోటీసులు జారీ చేయడం, సాక్ష్యాలను సేకరించేందుకు, పన్నులను రికవరీ చేయడానికి నేరుగా విచారణలు నిర్వహించేందుకు డిపార్ట్‌మెంట్ దీనికి అనుమతిస్తుంది.

# పతంజలిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందే

న్యూఢిల్లీ: తప్పుదోవ పట్టిస్తున్న పతంజలి ప్రకటనల విషయంలో ప్రభుత్వం ఇంతకాలం కళ్లు మూసుకుని కూర్చుందని దేశ సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర స్థాయిలో మండిపడింది. అంతేకాదు ఇలాంటి ప్రకటనల విషయంలో ఇంకా జాప్యం వద్దని.. కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందంటూ కేంద్రానికి ఆదేశాలు జారీ చేసింది. పతంజలి తప్పుడు ప్రకటనలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) వేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు ఇవాళ విచారణ జరిపింది. ఈ క్రమంలో తప్పుదోవ పట్టించే వైద్య ప్రకటనల సమస్యకు పరిష్కారం కనుగొనాలంటూ కేంద్రం తరఫు న్యాయవాదిని అత్యున్నత న్యాయస్థానం కోరింది. ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్‌కు చెందిన పతంజలి ఆయుర్వేద సంస్థకు గతంలోనే సుప్రీంకోర్టు వార్నింగ్ ఇచ్చింది. హెర్బల్ ఉత్పత్తులపై మోసపూరిత ప్రకటనలు చేస్తే ఒక్కొక్క ఉత్పత్తిపై భారీ జరిమానా తప్పదని తెలిపింది. కంపెనీ చేస్తున్న నిరాధారమైన, మోసపూరితమైన ప్రకటనలను ఆపివేయాలని, లేకపోతే ఆ సంస్థ తయారు చేసే ఒక్కో ఉత్పత్తిపై కోటి రూపాయల చొప్పున జరిమానా విధిస్తామని తీవ్రంగా హెచ్చరించింది. అంతేకాదు..ఆ యాడ్స్‌ను తక్షణమే నిలిపివేయాలని ఆదేశించింది కూడా. తమ ఉత్పత్తుల వల్ల కొన్ని వ్యాధులు నయం అవుతాయంటూ పతంజలి కంపెనీ కొన్ని ప్రకటనలు ఇస్తూ వచ్చింది. ఈ ప్రకటనలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ కిందటి ఏడాది ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) కోర్టులో కేసు వేసింది. ఆ ప్రకటనలు డాక్టర్లను కించపరిచేలా ఉన్నాయంటూ పేర్కొంది. ఈ పిటీషన్ పైనే ధర్మాసనం విచారణ జరిపింది. ఆధునిక అలోపతి వైద్యాన్ని, ఆ విధానాన్ని అనుసరించే డాక్టర్లను కించపరిచేలా..నిరాధార ఆరోపణలు చేస్తున్న పతంజలి ఆయుర్వేద సంస్థ ఉత్పత్తులను, ఆ ఉత్పత్తుల వ్యాపార ప్రకటనలను తక్షణమే నిలిపివేయాలని ఆదేశించింది. పతంజలి సంస్థ డాక్టర్లపై కించపరిచేలా వ్యవహరించటం సరికాదని ఈ సందర్భంగా ధర్మాసనం సూచించింది.



## యూపీఐ చెల్లింపులను సులభతరం చేసేందుకు పాకెట్ యూపీఐని ప్రారంభించిన మోబిక్విక్





**హైదరాబాద్ :** వన్ మోబిక్విక్ సిస్టమ్స్ లిమిటెడ్ (మోబిక్విక్), ఒక ఫిన్‌టెక్ కంపెనీ, దాని ప్లాట్‌ఫారమ్‌లో పాకెట్ యూపీఐ అనే కొత్త ఫీచర్‌ను ప్రవేశపెట్టింది.ఇది వినియోగదారులు బడ్జెట్, ఫైనాన్స్ మేనేజ్‌మెంట్‌పై మెరుగైన నియంత్రణను కలిగి ఉండటానికి వీలు కల్పిస్తుంది. పాకెట్ యూపీఐ వినియోగదారులు వారి బ్యాంక్ ఖాతాను లింక్ చేయకుండా మోబిక్విక్ వాలెట్ ద్వారా యూపీఐ చెల్లింపులను చేయడానికి అనుమతిస్తుంది. ఈ సందర్భంగా మోబిక్విక్ సహ వ్యవస్థాపకుడు అండ్ సీఈఓ బిపిన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ%ోా%. ఫిన్‌టెక్ అనేది వినియోగదారుల డిమాండ్‌లను తీర్చడానికి స్థిరమైన ఆవిష్కరణలు అవసరమయ్యే డైనమిక్ రంగమన్నారు. పాకెట్ యూపీఐతో తాము డిజిటల్ వాలెట్‌కు కొత్త ఫీచర్లను జోడించామని తాము విశ్వసిస్తామన్నారు. యూపీఐని ని నేరుగా బ్యాంక్ ఖాతాలకు లింక్ చేయడం ద్వారా, వినియోగదారులు తరచుగా చిన్న ఖర్చులను నిర్లక్ష్యం చేస్తారన్నారు. పాకెట్ యూపీఐ అనేక చిన్న లావాదేవీలను ఒకే వాలెట్‌గా ఏకీకృతం చేయడం ద్వారా ఫైనాన్స్‌ను క్రమబద్ధీకరిస్తుందన్నారు. వినియోగదారులకు వారి ఆర్థిక వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించడానికి శక్తివంతమైన సాధనాన్ని అందిస్తుందన్నారు.

## 57 వేల డాలర్లకు ఎగువకు బిట్‌కాయిన్



ప్రముఖ క్రిప్టో కరెన్సీ బిట్‌కాయిన్ మళ్లీ పుంజుకుని రెండేళ్ల గరిష్టానికి చేరుకుంది. 2021 తరువాత తొలిసారి 54 వేల డాలర్లను దాటింది. ఓ దశలో 57 వేల డాలర్ల పైకి చేరుకున్న బిట్‌కాయిన్ ప్రస్తుతం 56 వేల ఎగువన ట్రేడవుతోంది.మరో క్రిప్టో కరెన్సీ ఏథీరియం కూడా 3200 మార్కు ఎగువన కొనసాగుతోంది. 2022 తరువాత ఈ క్రిప్టోకు ఇదే గరిష్ఠం. అమెరికాకు చెందిన ప్రముఖ క్రిప్టో ఇన్వెస్టర్, సాఫ్ట్‌వేర్ సంస్థ మైక్రోస్ట్రాటజీ ఇటీవల 155 మిలియన్ డాలర్లు వెచ్చించి 3వేల బిట్ కాయిన్లను కొనుగోలు చేసినట్లు వెల్లడించింది. దీనికితోడు బిట్‌కాయిన్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌కు అమెరికా ఆమోదం తెలపడం కూడా క్రిప్టోలు రాణించడానికి మరో కారణం. ఈ కారణంతోనే బిట్‌కాయిన్‌లో చాలా రోజుల తరువాత మళ్లీ కనుగోళ్లు వెల్లువెత్తాయి. మరో క్రిప్టో కరెన్సీ ఏథీరియం కూడా 3200 మార్కు ఎగువన కొనసాగుతోంది. 2022 తరువాత ఈ క్రిప్టోకు ఇదే గరిష్టం.

## అనంత్ అంబానీ – రాధిక మర్చంట్ ప్రీ వెడ్డింగ్.... అతిథులకు 2,500 రకాల వంటకాలు



రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ, నీతా అంబానీ దంపతుల చిన్న కుమారుడు అనంత్ అంబానీ, ప్రముఖ వ్యాపారవేత్త వీరేన్ మర్చంట్ కుమార్తె రాధిక జులై నెలలో పెళ్లి పీటలెక్కబోతున్నారు. ఈ క్రమంలో మూడు రోజుల పాటు ప్రీ వెడ్డింగ్ నిర్వహించనున్నారు. ఈ ప్రీ వెడ్డింగ్‌కు సంబంధించి రోజుకో ప్రత్యేకత బయటికొస్తోంది. సెలబ్రిటీల వివాహాలంటేనే ప్రత్యేకత ఉంటుంది. అంతేకాదు.. ప్రీ వెడ్డింగ్ నుంచి మొదలుకుంటే.. పెళ్లి తంతు ముగిసేదాకా ప్రతిదీ ఆసక్తికరంగానే ఉంటుంది. అపక కుబేరుడు అంబానీ ఇంట జరిగే పెళ్లి వేడుక అంటే ఇంకెంతో స్పెషల్‌గా ఉంటుంది.

## స్కిల్స్‌కు పెద్దపీట.... ఏఐ దూకుడు వల్లే





**న్యూఢిల్లీ :** అన్ని రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వేగంగా దూసుకుపోతుండటంతో మనదేశంలోని దాదాపు 94శాతం కంపెనీలు తమ ఉద్యోగులకు కొత్త స్కిల్స్‌ను నేర్పిస్తున్నాయి. ఈ విషయాన్ని ప్రొఫెషనల్ నెట్‌వర్కింగ్ ప్లాట్‌ఫామ్ లింక్డ్ఇన్ చేసిన సర్వే తెలిపింది. ఈ సంస్థ తాజా వర్క్‌ప్లేస్ లెర్నింగ్ రిపోర్ట్ ప్రకారం, 2024లో కంపెనీలకు.. నైపుణ్యం పెంచడం, వ్యాపార లక్ష్యాల కోసం నేర్చుకోవడం, నేర్చుకునే సంస్కృతిని సృష్టించడం... అనేవి మొదటి మూడు మొదటి ప్రాధాన్యతలు. 53శాతం కంపెనీలు తమ ఉద్యోగులకు ఆన్‌లైన్ శిక్షణ, అభివృద్ధి కార్యక్రమాలను అందించాలని చూస్తున్నాయి. ఆఫీసుల్లో ఏఐకి విపరీతమైన ప్రాధాన్యం పెరగడంతో, మనదేశంలోని 98శాతం మంది కంపెనీలు ఉద్యోగ అభ్యర్థుల నుంచి నైపుణ్యాలను కోరుకుంటున్నాయి. కంపెనీలు ఏఐ నైపుణ్యం మాత్రమే కాకుండా సాఫ్ట్ స్కిల్స్ నేర్చుకునే సామర్థ్యం ఉన్న అభ్యర్థులకు విలువ ఇస్తున్నాయి. మనదేశంలోని 91శాతం లెర్నింగ్ అండ్ డెవలప్‌మెంట్ నిపుణులు ఆర్థిక వ్యవస్థలో మానవ నైపుణ్యాలను కీలకంగా చూస్తున్నారని రిపోర్ట్ వెల్లడించింది.

## మరో టాటా ఐపీవో!.. 16000 కోట్ల నిధుల సమీకరణే లక్ష్యం

**న్యూఢిల్లీ :** తమ ఎలక్ట్రిక్ వాహన (ఈవీ) విభాగాన్ని సైతం దేశీయ స్టాక్ మార్కెట్లలోకి ప్రవేశ పెట్టాలని టాటా గ్రూప్ యోచిస్తున్నది. టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ (టీపీఈఎం)ను వచ్చే 12-18 నెలల్లో పబ్లిక్ ఇష్యూకు తీసుకురావాలని భావిస్తున్నట్టు సమాచారం. 1-2 బిలియన్ డాలర్ల (గరిష్ఠంగా రూ.16,300 కోట్లు) నిధుల సమీకరణే లక్ష్యంగా ఈ ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) రావచ్చని చెప్తున్నారు. అయితే దేశంలో ఈవీల మార్కెట్‌నుబట్టి, కంపెనీ ఈవీలకున్న గిరాకీ ఆధారంగా దీనిపై స్పష్టత వచ్చే వీలుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. ఈ ఐపీవో సొమ్మును సంస్థ విస్తరణకు పెట్టుబడిగా వినియోగించనున్నారు. ఇక ఇప్పటికే టాటా గ్రూప్‌నకు చెందిన అనేక కంపెనీలు భారతీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడ్ అవుతున్న విషయం తెలిసిందే. టీసీఎస్, టాటా మోటర్స్, టాటా పవర్, టాటా స్టీల్, టాటా కెమికల్స్, టైటాన్ ఇలా ఎన్నో ఉన్నాయి.



# లోక్‌సభ ఎన్నికలకు ముందు అంచనాలను మించిన భారత్ జీడీపీ వృద్ధి రేటు..



న్యూఢిల్లీ: డిసెంబర్ త్రైమాసికానికి సంబంధించిన జీడీపీ డేటాను ప్రభుత్వం విడుదల చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్ త్రైమాసికంలో భారత జిడిపి వృద్ధి 8.4 శాతానికి పెరిగింది. 2024 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికి సంబంధించి గణాంకాల మంత్రిత్వ శాఖ ఈ డేటాను విడుదల చేసింది. అంతకుముందు సెప్టెంబర్ 2023 త్రైమాసికంలో జీడీపీ వృద్ధి 7.6 శాతంగా ఉంది. డిసెంబరు త్రైమాసికంలో భారతదేశ జిడిపి వృద్ధి తక్కువగా ఉండవచ్చని ఇప్పటికే అంచనా ఉంది. కానీ ఇప్పుడు ఈ సంఖ్య ఊహించిన దాని కంటే మెరుగ్గా ఉంది.

**అంచనా ఏమిటి?**

2024 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో జిడిపి వృద్ధిరేటు 7 శాతంగా ఉంటుందని రిజర్వ్ బ్యాంక్ గతంలో అంచనా వేసింది. కానీ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) తన నివేదికలో అంచనా వేసిన వృద్ధి తక్కువగా ఉంది. ఎస్‌బీఐ నివేదిక ప్రకారం.. డిసెంబర్ 2024 త్రైమాసికంలో జీడీపీ వృద్ధి 6.7–6.9 శాతం మధ్య ఉండవచ్చు. అయితే రేటింగ్ ఏజెన్సీ ICRA డిసెంబర్ 2024 త్రైమాసికంలో జీడీపీ వృద్ధి 6 శాతం మాత్రమే ఉంటుందని అంచనా వేసింది. ఏది తక్కువ.

**జీడీపీ వృద్ధికి ఏ రంగం ఎంత దోహదం చేసింది?**

డిసెంబర్ 2024 త్రైమాసికంలో వ్యవసాయ రంగం వృద్ధి 0.8 శాతం క్షీణించింది. సెప్టెంబర్ 2023 త్రైమాసికంలో దాని వృద్ధి 1.6 శాతంగా ఉంది. మైనింగ్ రంగం వృద్ధి డిసెంబర్ 2024 త్రైమాసికంలో 7.5 శాతంగా ఉంది. ఇది అంతకు ముందు త్రైమాసికంలో 11.1 శాతంగా ఉంది. డిసెంబర్ 2024 త్రైమాసికంలో విద్యుత్, ఇతర యుటిలిటీల వృద్ధి 9 శాతంగా ఉంది. దేశంలోని అత్యంత ముఖ్యమైన 8 రంగాల వృద్ధి జనవరిలో 3.6 శాతానికి క్షీణించింది. ఇది గత 15 నెలల కనిష్ట స్థాయి. అంతకుముందు డిసెంబర్ 2023లో ప్రధాన రంగాల వృద్ధి 4.9 శాతం. ఫిబ్రవరి 29 గురువారం విడుదల చేసిన డేటాలో వాణిజ్య మంత్రిత్వ శాఖ ఈ సమాచారాన్ని ఇచ్చింది.

# సెమీ కండక్టర్ యూనిట్ల ఏర్పాటుతో జరిగేది ఇదే: కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్



న్యూఢిల్లీ: సెమీకండక్టర్ల విషయంలో ప్రపంచంతో పోటీ పడేందుకు భారత్ సిద్ధమైంది. ఇందులో భాగంగానే తాజాగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు సెమీకండక్టర్లను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న భారత్ ఇకపై సొంతంగా తయారీ చేసుకోనుంది.


ఈ దిశగా గురువారం అడుగుపడింది.

సెమీ కండక్టర్ల విషయంలో దేశం స్వావలంబన సాధించే దిశగా కేంద్రం మందడుగు వేసింది. దేశంలో మూడు సెమీ కండక్టర్ యూనిట్ల ఏర్పాటుకు గురువారం కేంద్ర క్యాబినేట్ పచ్చ జెండా ఊపింది. రూ. 1.26 లక్షల కోట్ల పెట్టుబడితో కేంద్రం మూడీ యూనిట్లను ఏర్పాటు చేయనుంది. గుజరాత్, అస్సాంలలో ఈ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నారు. త్వరలోనే ఈ యూనిట్ల ఏర్పాటుకు సంబంధించిన పనులు ప్రారంభంకానున్నాయి.

ఈ నేపథ్యంలో కేంద్ర టెలికాలం మంత్రి అశ్వినీ వైష్ణవ్ క్యాబినేట్ సమావేశంతో అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాబోయే వంద రోజుల్లో వీటి నిర్మాణపనులు ప్రారంభం కాబోతున్నాయని కేంద్ర మంత్రి తెలిపారు. వైట్ బోర్డ్‌పై వివరాలను వెల్లడించారు. తైవాన్‌కు చెందిన పవర్‌చిప్ సెమీకండక్టర్ మానుఫాక్చరింగ్ కార్ప్‌తో కలిసి టాటా ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ గుజరాత్‌లోని దొలేరాలోని సెమీకండక్టర్ ఫ్యాబ్‌ను ఏర్పాటుచేయనుందని తెలిపారు.

ఈ ప్లాంట్‌ను రూ.91వేల కోట్లతో ఏర్పాటు చేయనున్నారు. అస్సాంలోని మోరిగావ్‌లో రూ.27వేల కోట్లతో టాటా సెమీ కండక్టర్ అసెంబ్లీ, టెస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఇంకో యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నారు. జపాన్‌కు చెందిన రెనెసాస్ ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్, థాయ్‌లాండ్‌కు చెందిన స్టార్స్ మైక్రో ఎలక్ట్రానిక్స్‌తో కలిసి సీజీ పవర్ గుజరాత్‌లోని సనంద్‌లో మరో సెమీ కండక్టర్ యూనిట్‌ను రూ.7,600 కోట్ల పెట్టుబడితో ఏర్పాటుచేయనున్నట్లు వైష్ణవ్ చెప్పుకొచ్చారు.

# 4 లక్షల మంది బీఎడ్ అభ్యర్థులకు కేవలం 2,692 స్కూల్ అసిస్టెంట్ పోస్టులేనా..? : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



హైదరాబాద్ : మెగా డీఎస్సీ నోటిఫికేషన్ చాలా మంది బీఎడ్ అభ్యర్థులకు నిరాశ మిగిల్చిందంటూ సీఎం రేవంత్ రెడ్డిని ట్యాగ్ చేస్తూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్వీట్ చేశారు. 11,062 పోస్టుల నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అయితే దాదాపు 4 లక్షల మంది బీఎడ్ అభ్యర్థులకు కేవలం 2692 స్కూల్ అసిస్టెంట్ పోస్టులే ప్రకటించడం అన్యాయమన్నారు. ఈ పోస్టుల సంఖ్యను పెంచాలని కోరారు. గత ప్రభుత్వం కేవలం మూడు సార్లే టెట్ నిర్వహించిందని, మీరు ఏటా రెండు సార్లు చేపట్టాలని ప్రవీణ్ కుమార్ కోరారు. నిరుద్యోగులు తన దృష్టికి తీసుకొచ్చిన కొన్ని అంశాలను సీఎం రేవంత్ ముందు ఉంచి, వాటిని పరిశీలించాలని కోరారు.

**సీఎం రేవంత్ ముందు ఉంచిన అంశాలు ఇవే..**

1. సుప్రీంకోర్టు తీర్పు మేరకు బీఎడ్ (BEd) అభ్యర్థులకు ఎస్జీటీ (SGT) పోస్టులకు అర్హత లేనట్లే. ఈ లెక్కన కొత్త BEd కాలేజీ లకు అనుమతి ఇవ్వక పోవడం మంచిది.
2. బీఎడ్ చేసిన వారు పాఠశాల విద్యా శాఖలో కేవలం స్కూల్ అసిస్టెంటుకు మాత్రమే అర్హులు. వాళ్ల సంఖ్య దాదాపుగా నాలుగు లక్షలు ఉన్నది. కాని కేవలం 2629 పోస్టులే ప్రకటిస్తున్నట్లుగా వార్తలొస్తున్నయి. ఈ పోస్టులు ఎలాగైనా పెంచే విధంగా చూడగలరు.
3. గత ప్రభుత్వం కేవలం మూడు సార్లే టెట్ (TET) నిర్వహించింది. నిజానికి టెట్ సంవత్సరానికి రెండు పర్యాయాలు నిర్వహించాలి. ఈ సారి కూడా టెట్ నిర్వహించి నోటిఫికేషన్ వేయడం చేస్తే బాగుంటుంది. లేదా టెట్, డీఎస్సీ రెండూ ఒకే సారి కూడా చేస్తే చాలా మందికి అర్హత వచ్చే అవకాశం ఉంది. ఆన్‌లైన్ కాబట్టి పెద్దగా సమస్య ఉండక పోవచ్చు.
4. ఎస్జీటీ నుండి స్కూల్ అసిస్టెంటు ప్రమోషన్లలో నిష్పత్తి ప్రస్తుతం 70:30 ఉంది. అంటే 70 శాతం పదోన్నతి, 30 శాతం డైరెక్టు రిక్రూట్‌మెంట్. దీని వల్ల బీఎడ్ (BEd) అభ్యర్థులకు పోస్టులు తక్కువ కావడమే కాకుండా సంస్థలో vitality దెబ్బతినే ప్రమాదం ఉంది. అందుకే కొన్ని గురుకులాల్లో లాగా ఈ నిష్పత్తిని 50:50 లాగా సర్వీసు రూల్స్‌ను మారిస్తే అందరికీ లాభమైతది.
5. చాలా కాలంగా ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్, లైబ్రేరియన్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ రిక్రూట్‌మెంట్ ప్రభుత్వ పాఠశాలల్లో ఆగి పోయింది. వీళ్లను ఎంత అర్జంటుగా రిక్రూట్ చేస్తే (ప్రతి స్కూల్‌కు ఒకరు) అంత మంది తెలంగాణ బిడ్డలు సృజనాత్మకంగా,ఆరోగ్యంగా తయారవుతారు.
6. పాఠశాలల్లో మానసిక నిపుణులను (కౌన్సిలర్లు) ను నియమిస్తే తప్పకుండా విద్యార్థులపై ఒత్తిడి తగ్గి ఆత్మహత్యలు గణనీయంగా తగ్గే అవకాశముంది.
7. డీఎస్సీ 2008 అభ్యర్థులు న్యాయం కోసం తొక్కని గడప లేదు. వారికి పక్క రాష్ట్రంలో న్యాయం జరిగింది. మన దగ్గర కూడా వాళ్ల కన్నీళ్లను తుడిచే ప్రయత్నం చేయగలరు.
8. గురుకులం ఆశావహులు బ్యాక్ లాగ్ ఖాళీలను ఎలాగైనా నివారించేందుకు 'అవరోహణ క్రమంలో' రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి ప్రభుత్వం నుండి శుభవార్త కోసం ఎదురు చూస్తున్నారు.

# కొత్త పార్లమెంట్ భవనం ఫైవ్ స్టార్ జైలు: సంజయ్ రౌత్



ముంబై: మహారాష్ట్రకు చెందిన శివసేన (యూబీటీ) నేత, ఆ పార్టీ ఎంపీ సంజయ్ రౌత్ కొత్త పార్లమెంట్ భవనంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. దానిని ఫైవ్ స్టార్ జైలుగా అభివర్ణించారు. పార్లమెంట్ పని తీరు తీవ్రంగా దెబ్బతిన్నదని విమర్శించారు. గురువారం సంజయ్ రౌత్ మీడియాతో మాట్లాడారు. ఢిల్లీలోని సెంట్రల్ విస్తా పరిస్థితిని ప్రతి ఒక్కరూ చూడాలని అన్నారు. ఎంపీలు ఎదుర్కొంటున్న సమస్యలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. 'కొత్త పార్లమెంట్ పని చేయలేని ఫైవ్ స్టార్ జైలు లాంటిది' అని వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష కూటమి 'ఇండియా బ్లాక్' కేంద్రంలో అధికారంలోకి వస్తే చారిత్రక పాత పార్లమెంటు భవనానికి పార్లమెంట్ సమావేశాలను మార్చాలన్నది తమ పార్టీ ఉద్దేశమని తెలిపారు. 'మేము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు, మన చారిత్రక పార్లమెంటులో సమావేశాలు నిర్వహిస్తాం' అని అన్నారు.

# కాంగ్రెస్‌లో కలవరం



లక్నో: ఉత్తర్ ప్రదేశ్‌కు చెందిన పలువురు సమాజ్‌వాది పార్టీ ఎమ్మెల్యేలు మంగళవారం జరిగిన రాజ్యసభ ఎన్నికలలో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడడం కాంగ్రెస్‌కు బెంబేలు పుట్టిస్తోంది. అయితే ఈ క్రాస్ ఓటింగ్ వల్ల కాంగ్రెస్‌కు ఎటువంటి నష్టం వాటిల్లనప్పటికీ రానున్న లోక్‌సభ ఎన్నికలలో ఇది ఎటువంటి పరిణామాలకు దారితీస్తుందోనని కాంగ్రెస్ కలవరం చెందుతోంది. రాజ్యసభ ఎన్నికలలో క్రాస్ ఓటింగ్‌కు లేదా ఓటింగ్‌లో పాల్గొనని ముగ్గురు ఎస్‌పి ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌కు కంచుకోటగా పరిగణించే రాయబరేలి, అమేథీ లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తుండడమే కాంగ్రెస్‌లో వ్యక్తమవుతున్న ఆందోళనకు కారణంగా తెలుస్తోంది.

ఉత్తర్ ప్రదేశ్ అసెంబ్లీ ఎసమాజ్‌వాది పార్టీ చీఫ్ విప్‌గా ఉన్న మనోజ్ పాండే రాజ్యసభ ఎన్నికలకు కొద్ది నిమిషాల ముందు పార్టీకి రాజీనామా చేసి బిజెపి అభ్యర్థులకు తన మద్దతును ప్రకటించారు. ప్రముఖ బ్రాహ్మణ నాయకుడైన మనోజ్ పాండే రాయబరేలి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఉంఛహర్ అసెంబ్లీ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మరి కొద్ది నెలల్లో లోక్‌సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పాండే బిజెపిలోకి ఫిరాయించడంతో రాష్ట్రంలో కాంగ్రెస్‌కు మిగిలిన ఏకైక కంచుకోటకు కూడా బీటలు వార్చే పథకంగా రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ప్రస్తుతం రాయబరేలి లోక్‌సభ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

అయితే వచ్చే లోక్‌సభ ఎన్నికలలో తాను రాయబరేలి నుంచి పోటీ చేయనని, తన కుటుంబంలో నుంచి ఒకరు పోటీ చేస్తారని ప్రకటించిన ఆమె రాజస్థాన్ నుంచి రాజ్యసభ సభ్యురాలిగా పోటీ చేసి గెలుపొందారు. దీంతో రానున్న లోక్‌సభ ఎన్నికలలో ఈ స్థానాన్ని కూడా దక్కించుకోవడానికి బిజెపి పథక రచన చేస్తోంది. ఇప్పటికే అదితి సింగ్, దినేష్ ప్రతాప్ సింగ్ వంటి పలువురు ఠాకూర్ సామాజిక వర్గానికి చెందిన పలువురు ప్రముఖ నాయకులు కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో చేరిపోయారు. తాజాగా పాండే కూడా కాషాయ కండువా కప్పుకోవడం లోక్‌సభ ఎన్నికలకు ముందు బిజెపికి లసివచ్చే పరిణామంగా మారనున్నంది.

కాగా..రాజ్యసభ ఎన్నికలలో బిజెపికి అనుకూలంగా క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన ఏడుగురు ఎస్‌పి ఎమ్మెల్యేలలో ఒకరైన రాకేష్ ప్రతాప్ సింగ్ అమేథీ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని గౌరీగంజ్ అసెంబ్లీ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సింగ్ తమ పార్టీలోకి రావడం వల్ల అమేథీలో బిజెపి మరింత బలపడే అవకాశం ఉంది. 2019 లోక్‌సభ ఎన్నికలలో అమేథీ నుంచి పోటీ చేసిన బిజెపి అభ్యర్థిని స్మృతి ఇరానీ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని 55 వేల ఓట్ల తేడాతో ఓడించారు.

రానున్న లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ తన పూర్వవైభవాన్ని తిరిగి పొందకుండా చేయడమే బిజెపి వ్యూహంగా కనిపిస్తోంది. కాగా..రాజ్యసభ ఎన్నికలకు దూరంగా ఉన్న మరో ఎస్‌పి ఎమ్మెల్యే మహారాజీ దేవి గతంలో అమేథీ అసెంబ్లీ స్థానానికి ప్రాతినిధ్యం వహించారు. కుంహర్ సామాజిక వర్గానికి చెందిన ఆమె కూడా సమీప భవిష్యత్తులో బిజెపిలో చేరవచ్చని వూహాగానాలు సాగుతున్నాయి. ఇలా ఉండగా లోక్‌సభ ఎన్నికల కోసం కుదిరిన సీట్ల సర్దుబాటు ఒప్పందంలో భాగంగా అమేథీ, రాయబరేలి స్థానాలను కాంగ్రెస్‌కు ఎస్‌పి కేటాయించింది.

రాయబరేలి నుంచి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ పోటీ చేస్తారన్న ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. 2019 లోక్‌సభ ఎన్నికలలో రాయబరేలి స్థానం ఒక్కటే కాంగ్రెస్ ఖాతాలో పడింది. 2004 నుంచి వరుసగా ఈ స్థానంలో సోనియా గాంధీ గెలుస్తూ వస్తున్నప్పటికీ ఆమె సాధించిన మెజారిటీ ఓట్లు మాత్రం క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆమె రాయబరేలి ప్రజలకు భావోద్వేగంతో రాసిన లేఖలో ఈ స్థానంలో తాను ఇకపై పోటీ చేయనప్పటికీ తన కుటుంబానికి చెందిన వ్యక్తులకు మాత్రం మద్దతు కొనసాగాలని విజ్ఞప్తి చేశారు. సోనియా గాంధీ నిష్క్రమణతో కాంగ్రెస్ చివరి కంచుకోట రాయబరేలిని కూడా తమ ఖాతాలో వేసుకోవాలని బిజెపి ఉవ్విళ్లూరుతూ ఆ దిశగా పావులు కదుపుతోంది.

# కేసుల విచారణపై స్టేలకు ఇక 6 నెలల గడువు ఉండదు


న్యూఢిల్లీ: హైకోర్టులలో సివిల్ లేదా క్రిమినల్ కేసుల విచారణపై విధించే స్టే ఉత్తర్వుల గరిష్ఠ కాలపరిమితి ఆరు నెలు మాత్రమే ఉంటుందని, ఆ తర్వాత ఆ ఉత్తర్వులు వాటికవే రద్దయిపోతాయంటూ 2018లో తాను ఇచ్చిన తీర్పును ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం గురువారం పక్కనపెట్టింది. చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలో జస్టిస్ అభయక్ ఎస్ ఓకా, జస్టిస్ జెబి పార్దీవాలా, జస్టిస్ పంకజ్ మిథల్, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసింది. రాజ్యాంగంలోని 162వ అధికరణ మేరకు ఆరు నెలల తర్వాత ఆటోమేటిక్‌గా స్టే ఉత్తర్వులు తొలగిపోయే ఆదేశాలు చ్చే అధికారం సుప్రీంకోర్టుకు లేదని ధర్మాసనం తెలిపింది. ఏ కోర్టులోనైనా పెండింగ్‌లో ఉన్న కేసులను పరిశరిష్కరించడానికి కాలపరిమితిని రాజ్యాంగపరమైన న్యాయస్థానాలు నిర్దేశించరాదని ధర్మాసనం తెలిపింది. హైకోర్టు పొడిగిస్తే తప్ప ఆరు నెలల తర్వాత హైకోర్టు ఇచ్చే స్టే ఉత్తర్వుల గడువు దానంతటదే ముగుస్తుందని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వకుండా ఉండాల్సిందని ధర్మాసనం అభిప్రాయపడింది. క్షేత్ర స్థాయిలో పరిస్థితి కోర్టులకే అధికంగా తెలుస్తుందని, ఏదైనా కేసు ప్రాధాన్యతను నిర్ణయించే అధికారం కోర్టులకే ఉంటుందని సుప్రీంకోర్టు పేర్కొంది. అసాధారణ పరిస్థితులు ఎదురైనపుడు ప్రత్యేక పరిస్థితులలో మాత్రమే కేసుల విచారణకు కాలపరిమితిని కోర్టులు విధించవచ్చని ధర్మాసనం తెలిపింది. కాగా.. సివిల్, క్రిమినల్ కేసుల విచారణపై హైకోర్టు లేదా దిగవ కోర్టు ఇచ్చే స్టే ఉత్తర్వుల కాల పరిమితి ఆరు నెలలు మాత్రమే ఉండాలని, ఆ తర్వాత ఆటోమేటిగ్గా ఆ ఉత్తర్వుల కాలం చెల్లిపోతుందని సుప్రీంకోర్టు 2018 ఏషియన్ రిసర్ఫేసింగ్ తీర్పులో పేర్కొంది. ఈ తీర్పుపై అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్, ఇతరులు దాఖలు చేసిన వాదనలు పూర్తి చేసిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం 2023 డిసెంబర్ 13న తన తీర్పును రిజర్వ్ చేసింది. గురువారం ఈ తీర్పును ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం వెలువరించింది.

# ఒడిస్సా టూ మహారాష్ట్ర.. స్కూటీపై కిలాడీ లేడీ నయా దందా.. పోలీసుల విచారణలో షాకింగ్ నిజాలు



ఓ కిలాడీ లేడీ ఆదిలాబాద్ జిల్లా పోలీసులకు దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది. అలా ఇలా కాదు ఏకంగా నాలుగేళ్లు దర్జాగా 600 కిమీలు స్కూటీపై చక్కర్లు కొడుతూ సవాల్ గా విసిరింది. స్కూటీపై చక్కర్లు కొడితే తప్పేంటీ అనేగా.. ఆ లేడీ చక్కర్లు కొట్టింది ఏదో సరదా కోసమో లేదా అదేదో లో అలీలా బీదర్ లో ఇసుక చల్లుకోవడం కోసమో కాదు. ఏకంగా గంజాయిని రవాణా చేసేందుకే. అవును నాలుగేళ్లుగా ఎవ్వరికి అనుమానం రాకుండా ఎంచక్కా స్కూటీపై 600 కిమీలు పైగా ప్రయాణిస్తూ యదేచ్ఛగా గంజాయి రవాణా చేసింది. సీన్ కట్ చేస్తే ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ పోలీసులకు ఎట్టకేలకు చిక్కింది. పేరు మోహినీ సంతోష్ ఠాక్రే.. వయసు 34 ఏళ్లు. ఒడిస్సా టూ మహరాష్ట్ర స్కూటీ పై ప్రయాణం. ఒకరోజో రెండు రోజులో కాదు నాలుగేళ్లుగా లాంగ్ డ్రైవ్ లో ద్వి చక్ర వాహనాలపై దూసుకెళ్లడం సరదా. అందులోను మహిళ కావడంతో ఇన్నాళ్లు అంత దూరం స్కూటీ పై ఎందుకు ప్రయాణిస్తోందని ఎవ్వరు గమనించాలేదు. సీన్ కట్ చేస్తే ఇదిగో ఇలా 28 కిలోల గంజాయితో రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాక కానీ తెలియలేదు మోహినీ అసలు విశ్వరూపం. ఈ కిలాడీ లేడు అసలు నాలుగేళ్లుగా 600 కిమీలకు పైగా స్కూటీపై ప్రయాణిస్తోంది సరదా కోసం కాదు.. అక్రమ గంజాయి తరలింపు కోసమని. యాంటి నార్కోటిక్ బ్యూరో సమాచారం మేరకు ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం పోలీసులు కాపుకాసి.. మాన్కాపూర్ గ్రామం సమీపంలో ఈ మహిళను పట్టుకున్నాక కానీ అసలు భాగోతం తెలియలేదు.. తాను చేస్తోంది గంజాయి అక్రమ రవాణా అని. మోహిని అదుపులోకి తీసుకొని తమదైన స్టైల్ లో విచారించిన పోలీసులకు కిలాడీ లేడీ నాలుగేళ్లుగా సాగించిన గంజాయి అక్రమ రవాణా సమాచారం పూసగుచ్చినట్టు వివరించింది. ఒడిస్సా లోని మల్కన్ గిరి నుండి మహారాష్ట్ర లోని వాసిం కు 600 కిలోమీటర్ల దూరం స్కూటిపై ప్రయాణించి గంజాయి సరఫరా చేస్తున్నానని తెలిపింది మోహినీ సంతోష్ ఠాక్రే (34) అనే మహిళ. ఒడిస్సాలో గంజాయి పొలంలో కూలీగా పనిచేస్తున్న సమయంలో గంజాయి స్మగ్లర్ గా మారినట్టు తెలిపింది. అడ్డదారిలో ఈజీ మనికోసం ఈ ఫీట్లు చేసినట్టు తెలిపింది మోహిని. కిలాడీ లేడిని అరెస్ట్ చేసిన గుడిహత్నూర్ పోలీసులు నిందితురాలి వద్ద నుండి రెండు సెల్ ఫోన్లు, ఒక స్కూటీ, 28 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ఆవిడ నటవిశ్వరూపాన్ని చూసి విస్తుపోయామని తెలిపారు మహిళ పోలీసులు.

# బిజెపి మళ్లీ గెలిస్తే రూ.2,000 కానున్న గ్యాస్ బండ



ఝార్‌గ్రామ్: కేంద్రంలో బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే వంట గ్యాసు సిలిండర్ ధరను రూ. 2,000కు పెంచుతుందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ జోస్యం చెప్పారు. ఝార్‌గ్రామ్ జిల్లాలో గురువారం ఒక ప్రభుత్వ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ బిజెపి మళ్లీ కేంద్రంలో అధికారాన్ని చేపడితే వంటగ్యాసు సిలిండర్ ధరను రూ. 1,500 నుంచి రూ. 2,000కు పెంచవచ్చని అన్నారు. మళ్లీ పాత కాలం నాటి పొయ్యి వెలిగించడానికి కట్టెల కోసం వెళ్లాలని ఆమె వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఏప్రిల్ నెలాఖరు నాటికల్లా ఆవాస్ యోజన కింద పేదలకు ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని ఆమె కేంద్ర ప్రభుత్వానికి గడువు విధించారు.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com